ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 9 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 142 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రేషన్ కార్డుల జారీ కోసం కేబినేట్ సబ్ కమిటీ



# అమెరికాలో కొనసాగుతున్న సీఎం పర్యటన

**కాగ్నిజెంట్,చార్లెస్ స్వాబ్ తదితర సంస్థలకు స్వాగతం**
**బిజీ బిజీగా గడుపుతున్న రేవంత్ రెడ్డి**
**పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా ఒప్పందాలు**
**డల్లాస్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం**
**మహాత్ముడికి ఘనంగా నివాళులు**





**హైదరాబాద్,ఆగస్ట్8(అక్షరం న్యూస్):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా అమెరికాలో వివిధ బహుళజాతి సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ నెల 3న అమెరికా వెళ్లిన సీఎం ఇప్పటి వరకు ఐదు రోజుల వ్యవధిలో 10 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు.

## వయనాడ్‌లో 417కు చేరిన మృతుల సంఖ్య

**శనివారం వరద ప్రాంతాల్లో ప్రధాని పర్యటన**



**న్యూఢిల్లీ,ఆగస్ట్8:**
ప్రకృతి సృష్టించిన బీభత్సంతో కేరళలో వయనాడ్ జిల్లా ఇప్పుడిప్పుడే తేరుకుంటోంది. అయినా వర్షభయం మాత్రం వున్నాడుతూనే ఉంది. ఈ క్రమంలో బాధిత ప్రజలను ఓదార్చి, విలయాన్ని నేరుగా చూడాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ఈ మేరకు శనివారం ఆయన వయనాడ్ జిల్లాలోని చూరల్మల, ముండక్క గ్రామాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 10వ తేదీన.. శనివారం ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. అలాగే నిరాశ్రయులు తలదాచుకున్న పునరావాస కేంద్రాలను సైతం ఆయన ఈ పర్యటనలో భాగంగా సందర్శించనున్నారు.
వయనాడ్‌లో చోటు చేసుకున్న ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతోపాటు కేరళ, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన ఎంపీలు విజ్ఞప్తి చేసిన విషయం విదితమే. పర్యటన అనంతరం ప్రధాని ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారన్నది ఆసక్తిగా ఎదరు చూస్తున్నారు.

# యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

**రెపోరేటులో మార్పు లేదన్న ఆర్‌బిఐ**
**యూపిఐ చెల్లింపుల్లో 5 లక్షల వరకు అనుమతి**
**వివరాలు వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్ దాస్**

ముంబై,ఆగస్ట్8:విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్పులు చేర్పులు చేయకుండా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. పరపతి విధాన కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కూడా రెపో రేటును ఆర్‌బీఐ యథాతథంగా కొనసాగిస్తూ వస్తోంది. ఆర్‌బీఐ బెంచ్‌మార్క్ వడ్డీ రేటును యథాతథంగా కొనసాగించడం ఇది 9వ సారి కావడం గమనార్హం. ద్రవ్యోల్బణం, వృద్ధి అనేవి రెండూ కూడా సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి. అయినప్పటికీ ఆహార ధరల విషయమంలో అప్రమత్తత అవసరమని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంపీసీ తొలిసారిగా సమావేశమైంది. మొత్తంగా చూస్తే



# జిఎస్టీ కుంభకోణంలో సిఐడి దూకుడు

**మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ తదితరులకు నోటీసులు**
**రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం**

**హైదరాబాద్,ఆగస్ట్8(అక్షరం న్యూస్):**
జిఎస్టీ కుంభకోణంలో సిఐడి అధికారులు దూకుడు పెంచారు. జిఎస్‌టి కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌తో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరికి నోటీసులు ఇచ్చేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. కొద్ది రోజుల్లోనే వీరికి నోటీసులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. మొదట ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు చేపట్టారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ కేసును సిఐడికి అప్పగించింది. సిసిఎస్ నుంచి ఎఫ్‌ఐఆర్ ఆధారంగా కేసు నమోదు చేసిన సిఐడి అధికారులు దర్యాప్తును ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం మేరకే మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ సహా నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వీస్ టాక్స్ అదనపు



## సాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం

**26 గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ పరుగులు**



## బంగ్లాలో కొనసాగుతున్న అనిశ్చితి

**భారత వీసా సెంటర్లు మూసివేత**



## రాష్ట్రంలో త్వరగా హైవేల నిర్మాణం

**లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపి ఈటెల**
**హామీ ఇచ్చిన మంత్రి నితిన్ గడ్కరీ**



# అమెరికాలో కొనసాగుతున్న సీఎం పర్యటన

ఈ క్రమంలో టెక్సాస్ చేరుకున్న సిఎం బృందం డల్లాస్‌లో మహాత్ముడి విగ్రహం వద్ద నివాళి అర్పించింది. పూలమాలు వేసిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీదర్ బాబు, కోమటిరెడ్డిలు శ్రద్ధాంజలి ఘటించారు. ఇక ఒప్పందాల్లో భాగంగా కాగ్నిజెంట్ సంస్థ త్వరలో హైదరాబాద్ లో అతిపెద్ద క్యాంపస్ ను ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ క్యాంపస్ ఏర్పాటు అయితే 15 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. వాల్ష్ కార్రా హోల్డింగ్స్ సంస్థ వీ?హబ్ లో ఐదు మిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. తెలంగాణ స్టార్టప్?లలో 100 మిలియన్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొంది. అదే విధంగా ఆర్సీసియం సంస్థతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ ద్వారా దాదాపు 500 హై? ఎండ్ టెక్ ఉద్యోగాలు లభిస్తాయి.
స్వచ్ఛ్ బయో సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటిచింది. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా ఐదు వందల మందికి కొలువులు రానున్నాయి. మరో సంస్థ ట్రైజిన్ టెక్నాలజీస్ హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవెలప్మెంట్, డెలివరీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా దాదాపు 1000 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. హెచ్‌సీఏ హెల్త్ కేర్ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్ విస్తరించేందుకు అంగీకారం తెలిపింది.
గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే ఏడాది వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించనున్నట్టు కార్నింగ్ సంస్థ వెల్లడించింది. వీవీంట్ పార్మా 400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్టు తెలిపింది. ఈ సంస్థ ద్వారా
వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. చా÷-లంగ్÷స్ స్వాబ్ హైదరాబాద్ లో భారతదేశంలోనే మొదటి టెక్నాలజీ డెవెలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు ఇవాళ ప్రకటించింది. ఈ సంస్థ ఇండియాలో ఎంచుకున్న మొట్టమొదటి నగరం హైదరాబాద్ కావడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం అయ్యేందుకు వరల్డ్ బ్యాంకు సంసిద్ధంతను ప్రకటించింది.

# యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

ఇది 50వ సమావేశం. ఈ సమావేశంలో మానిటరీ పాలసీ కమిటీలోని ఆరుగురిలో నలుగురు పాలసీ రేటును యథాతథంగా ఉంచాలనే నిర్ణయానికి అనుకూలంగా ఓటు వేశారని శక్తికాంత దాస్ చెప్పారు. ముఖ్యంగా.. సెంట్రల్ బ్యాంక్ నుంచి బ్యాంకులు డబ్బు తీసుకునే రేటు. రెపో రేటు స్థిరంగా ఉండటంతో మన రుణ వాయిదాలో ఎలాంటి మార్పులు చేర్పులు ఉండబోవు. రెపో రేటు తగ్గితే మన హోమ్ లోన్, పర్సనల్ లోన్, కార్ లోన్ వాయిదా తగ్గుతుంది. ఆర్‌బీఐ చివరిసారిగా గతేడాది ఫిబ్రవరిలో రెపో రేటును మార్చింది. ఆ తర్వాత 0.25 శాతం పెరిగి 6.50 శాతానికి చేరుకుంది. ఆహార పదార్థాల ధరలు పెరగడంతో ఏప్రిల్ - మే వరకూ స్థిరంగా ఉన్న ద్రవ్యోల్బణం.. జూన్‌లో మళ్లీ పెరిగింది. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం కాగా.. ఒకటి, రెండు, నాలుగో త్రైమాసికంలో 7.2 శాతం, మూడో క్వార్టర్‌లో 7.3 శాతంగా ఉండే అవకాశం. ఆహార ద్రవ్యోల్బణం అనేది నైరుతి రుతుపవనాల కారణంగా దిగొచ్చే అవకాశం ఉంది. 2024-25లో ద్రవ్యోల్బణం 4.5 శాతం.. రెండో త్రైమాసికంలో 4.4శాతం.. మూడో త్రైమాసికంలో 4.7శాతం .. నాలుగో త్రైమాసికంలో 4.3 శాతంగా ఉండవచ్చు. భారత కరెన్సీ రూపాయి మారకం విలువ విషయానికి వస్తే.. పరిమిత శ్రేణిలోనే ఉంది. భారత విదేశీ మారక నిల్వలు ఆగస్టు రెండు నాటికి రికార్డ్ స్థాయిలో 675 బిలియన్ డాలర్లకు చేరవచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు ఒకవైపు పెరుగు తుంటే.. బ్యాంకుల డిపాజిట్లు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు క్రెడిట్ డిమాండ్‌ను అందుకోవ డంలో ఇబ్బంది పడుతున్నాయి. వ్యక్తిగత రుణ వితరణలో గణనీయ వృద్ధిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. టాపప్ లోన్లు, బంగారు రుణాలను ఇవ్వడంలో ఆర్థిక సంస్థలు పెద్దగా నిబంధనలను పాటించడం లేదు. ఇలాంటి వాటిని అరి కట్టాలి. ఇక ఆర్బీఐ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ట్యాక్స్ టాక్స్ పేమెంట్లపై యూపీఐ లిమిట్‌ను పెంచుతూ నిర్ణయం తీసున్నారు. గతంలో రూ. లక్ష రూపాయలు ఉండే యూపీఐ లిమిట్‌ను రూ.5 లక్షలకు పెంచినట్టు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. అంటే ఇప్పుడు యూపీఐ ద్వారా ఒకేసారి రూ. లక్ష వరకూ చెల్లించవచ్చు. కేవలం కొద్ది గంటల్లోనే చెక్ క్లియరెన్స్‌కు చర్యలు తీసుకోవాలని ఆర్‌బీఐ గవర్నర్ ప్రతిపాదించారు. పాత ఇంటి రుణంపై అదనపు రుణం తీసుకుంటున్న తీరుపై శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై
ట్యాక్స్ చెల్లించేవారు రూ.5 లక్షల వరకూ ఎలాంటి ఇబ్బందీ లేకుండా యూపీఐతోనే చేయవచ్చు. దీనికి ఎలాంటి అదనపు చార్జీలు వేయరు. చెల్లింపులు డెబిట్ లేదంటే క్రెడిట్ కార్డులతో చేస్తే మాత్రం కొంత చార్జీలు పడతాయి. ఆర్బీఐ ఇలా చార్జీలు పెంచడమనేది కొత్తేమీ కాదు.. గతంలోనూ పలు మార్లు పెంచింది. అంతకుముందు 2023 డిసెంబర్‌లోనే హాస్పిటల్, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ వంటి వాటికి చేసే యూపీఐ పేమెంట్ లిమిట్‌ను ఆర్బీఐ రూ. 5 లక్షలకు పెంచింది. ప్రస్తుతం పన్ను చెల్లింపుల పరిమితిని కూడా పెంచేసింది. సాధారణ యూపీఐ ట్రాన్సాక్షన్ లిమిట్ విషయంలో మాత్రం మార్పేమీ చేయలేదు. అది గరిష్టంగా రూ. లక్ష మాత్రమే ఉంది.

## రాష్ట్రంలో త్వరగా

# హైవేల నిర్మాణం

న్యూఢిల్లీ,ఆగస్ట్8: నేషనల్ హైవేలను త్వరగా పూర్తి చేయాలని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు పార్లమెంటులో పలు కీలక విషయాలపై ఈటల మాట్లాడారు. తెలంగాణలో 1947 నుంచి 2004 లోపు ఎన్ని కిలోమీటర్ల నేషనల్ హైవేలు నిర్మాణం అయ్యాయో.. గత పదేళ్లలో అంతకంటే ఎక్కువ కిలోమీటర్ల హైవేలు నిర్మాణం అయ్యాయని వెల్లడించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, హైదరాబాద్ నుంచి ఛత్తీస్‌గఢ్, హైదరాబాద్ నుంచి నాగపూర్ జాతీయ రహదారులు నిర్మాణం అయ్యాయని తెలిపారు. కానీ హైదరాబాద్ సిటీ లోపల ట్రాఫిక్ పెరిగిపోవడంతో రోడ్డు ప్రమాదాలు పెరిగాయని అన్నారు. అందుకోసం అండర్ పాస్, ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించి రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీకి ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. జోడిమెట్ల చౌరస్తా దగ్గర పది ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన దాదాపు 60 మంది విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మరణించారని వివరించారు. విజయవాడ నేషనల్ హైవేపై రెండు ఓవర్ బ్రిడ్జిలు, అలాగే ఛత్తీస్‌గఢ్ హైవేపై రెండు ఓవర్ బ్రిడ్జిలు, కొంపల్లి నుంచి నాగపూర్ హైవేపై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. ఈ మార్గాల్లో మెట్రో రైలు నిర్మాణం చేయాలనే డిమాండ్ కూడా ఉందని గుర్తుచేశారు. ఓవర్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి కాబట్టి ఈ రెండిటిని కలిపి కోఆర్డినేట్ చేసుకొని నిర్మాణం చేపడితే తక్కువ ఖర్చు అవుతుందని స్పష్టం చేశారు. మంత్రి నితిన్ గడ్కారీ చాలా క్రియాశీలకంగా స్పందిస్తారని ఈ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఈటల రాజేందర్ కోరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ అడిగిన పలు ప్రశ్నలకు సభలో నితిన్ గడ్కరీ సమాధానం ఇచ్చారు. తెలంగాణ ఎంపీ ఈటల రాజేందర్ ఆ రాష్ట్రానికి చాలా పనులు కావాలని అడిగారని చెప్పారు. హైదరాబాద్ రింగ్ రోడ్ కోసం రూ.70 వేల కోట్లును కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ పనులు తాము చేస్తామని చెప్పారని అన్నారు. 50శాతం ల్యాండ్ అక్విజిషన్‌కి సంబంధించిన డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్నారని. అది పూర్తి అవ్వగానే నిర్మాణం చేపడతామని వివరించారు. ఈ విషయంపై ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కూడా కలిసినట్లు తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ హైవే రోడ్డుపై చాలా ప్రమాదాలు అవుతున్నాయని చెప్పారు. చాలామంది విద్యార్థులు చనిపోయారని కూడా తమ దృష్టికి వచ్చిందని గుర్తుచేశారు. దీనికి తాము కూడా చింతిస్తున్నామని అన్నారు. ఈ విషయంపై త్వరలోనే ఒక నిర్ణయానికి వస్తామని, మిగతా పనులు అన్నీ కూడా త్వరలోనే చేపడతామని నితిన్ గడ్కారీ పేర్కొన్నారు.

# అమెరికాలో పెట్టుబడుల వేట

**సిఎం రేవంత్ చర్చలు ఫలవంతం**

**పలు కంపెనీలు పెట్టుబడులకు సిద్ధం**

**ఒప్పందాలన్నీ ఖచ్చితంగా తెలంగాణ అభివృద్ధి కోసమే**

**నిరాధార వార్తలపై ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ వివరణ**



**హైదరాబాద్,ఆగస్ట్8:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణకు వచ్చిన పెట్టుబడులన్నీ బోగస్ అంటూ ప్రచారం జరగడాన్ని ఐటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ తీవ్రంగా ఖండించారు. మొన్న, నిన్న చేసిన కొన్ని పెట్టుబడుల ప్రకటనలు బోగస్ అని వార్తలు వెల్లువెత్తిన నేపథ్యంలో జయేశ్ రంజన్ వీడియో ద్వారా వివరణ ఇచ్చారు. తెలంగాణకు పెట్టుబడులన్నీ వాస్తవమే అని స్పష్టం చేశారు. పెట్టుబడుల కోసం అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అమెరికాలో చేస్తున్న మీటింగుల విశ్వసనీయత మీద తెలంగాణ ప్రజలకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదని తెలిపారు. అన్ని విషయాలు చెక్ చేసిన తర్వాతే మీటింగ్‌లు చేస్తున్నామని జయేష్ రంజన్ వీడియోలో స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్వాబ్ కంపెనీ హైదరాబాద్‌లో తమ సంస్థను నెలకొల్పేందుకు సిద్ధమైంది. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో ఈ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు డెన్నిస్ హోవార్డ్, రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్?మెంట్? సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛా÷-లంగ్÷స్ స్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్.. ఆపిల్ సంస్థ హెడ్ క్వార్టర్ ఆపిల్ పార్క్ వెళ్లనున్నారు. ఆపిల్ మ్యానిఫాక్చర్ టీమ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ కానున్నారు. ట్రినేట్ కంపెనీ సీఈఓతో చర్చించనున్నారు. ఆరమ్ గ్రూప్ ఆఫ్ కంపెనీతో భేటీ అయి హైదారాబాద్‌లో ఆ కంపెనీ డేటా సెంటర్స్ విస్తరణ కోసం చర్చలు నిర్వహించనున్నారు. పలువురు టెక్ కంపెనీల ప్రతినిధులతో లంచ్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. అంగెన్ సంస్థ సీనియర్ లీడర్‌షిప్‌తో పెట్టుబడులపై చర్చలు నిర్వహించ నున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల సంస్థ రెనేశాస్ తో, మ్యానిఫాక్చర్ సంస్థ అమాట్‌తో ఇన్వెస్ట్‌మెంట్‌పై చర్చలు నిర్వహించనున్నారు. పలు బిజినెస్ సంస్థలతో రౌండ్ టేబుల్ సమావేశంలో రేవంత్ పాల్గొననున్నారు. అలాగే బుధవారం ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో చర్చలు సఫలం కానున్నాయి. ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ, స్కిల్ యూనివర్సిటీ, ప్రజారోగ్య రంగాల్లో సహకారం అందించడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీకి నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో 400 కోట్లు పెట్టుబడితో ఇన్జెక్టబుల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించేలా వివింట్ సంస్థ కృషి చేస్తామని తెలిపింది. లైఫ్ సైన్సెస్ రంగంలో ఇన్నోవేషన్ డెవలప్మెంట్ కోసం కార్నింగ్ కంపెనీ సహకరిస్తామని తెలిపింది. అంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగంలో సహకారం కోసం కార్నింగ్ కంపెనీతో తెలంగాణ సర్కార్ ఎంఓయూ కుదుర్చుకుంది.

# ఫసల్‌బీమా యోజనతో రైతులకు అండ

## ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో ఆనందం

నిజామాబాద్,ఆగస్ట్8: కేంద్రం తీసుకుని వచ్చిన ఫసల్ బీమాలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రైతులకు మేలు జరుతుందని కూడా తెలిపింది. రైతులను ఆదుకునే క్రమంలో పసల్ బీమా యోజనలో చేరడం, రైతల కిస్తీకూడా ప్రభుత్వమే భరిస్తుందిన సిఎం, డిప్యూటి సిఎంలు కూడా వెల్లడించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది..ప్రకృతి కరుణించక అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతూ... ఇక వ్యవసాయం వద్దు అనుకునే రైతన్నకు ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన అండగా నిలుస్తోంది. దేశానికి వెన్నుముక రైతు , రైతు పంటలు పండిస్తేనే ప్రజలకు ఐదు వెళ్ళు నోట్లోకి వేలుతాయి. అలాంటి రైతు తాము పండించిన పంటకు అకాల వర్షాలతోనో అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతే అ రైతు పరిస్తితి ఏంటి అనుకునే తరుణంలో ఫసల్ బీమాయోజన వారికి ఆసరాగా నిలిచింది. పంట నష్టపోయిన రైతన్నను అమ్మలా అదుకుంటూతుంది. వ్యవసాయం దండుగ అని గతంలో అన్న రైతుకు వ్యవసాయం పండుగా అనేలా ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలకు బెదరకుండా తమ భూమిని సాగు
చేసి వ్యవసాయాన్ని చేసే దైర్యాన్ని ఇస్తుంది.. ఫసల్ బీమా యోజన పథకం. రైతు తాము పండించే పంట పెట్టుబడి ఎకరాకు అందులో రెండు శాతం ఫసల్ బీమా పథకం ప్రీమియం కడితే చాలు వరిపంటకు ఎకరాకు 34 వేల బీమా ఉండగా అందులో రెండు శాతం అంటే 680 రూపాయలు ప్రీమియం కడితే చాలు అలగే మొక్క జొన్న ... వేరుశనిగే పంటలకు రెండు శాతం ఉండగా పసుపు పంటకు మాత్రం 3.5 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంది.. దీంతో రైతుకు ఎదురయ్యే ఇబ్బందులు తెగుళ్ళ .. వడగళ్ళు.. పిడుగులు.. అకాల వర్షాలతో పంట నష్టపోతే ఆ రైతుకు ఫసల్ బీమా రక్షణగా నిలుస్తుంది.. వీటితో పాటు ఇందులోనే వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా



పత్తి పంటతో పాటు మిర్చిపంటకు కూడా రైతు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే వాతావరణం అనుకులించాకున్న వేసిన విత్తనం మొలకేత్తకపోయిన రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పెట్టుబడి నష్టపోకుండా ఫసల్ బీమా పథకం అండగా నిలుస్తుంది. పంటకోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అంతేకాదు క్లెయిమ్ సెటిల్ కోసం పంట నష్టాన్ని అంచనా వేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడతారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా పంట కోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్‌లోడ్ చేస్తారు. గతంలో ఎన్నో పంట బీమా పథకాలు ఉన్న కూడా తాము అకాల వర్షాలతో నష్టపోయేవాళ్ళమని... ఇప్పుడు ఫసల్ బీమాపై వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించడంతో తాము వ్యవసాయం అంటే కష్టం కాదని వ్యవసాయాన్ని ఇష్టంతో చేసుతున్నామని రైతులు తెలుపుతున్నారు.

## వయనాడ్‌లో 417కు చేరిన

# మృతుల సంఖ్య

వయనాడ్ జిల్లాలో భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు విరిగి పడడంతో మృతుల సంఖ్య 417కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని సమాచారం. అలాగే వందలాది మంది గల్లంతయ్యారు. వారి కోసం నేటికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. 10 వేల మందికి పైగా నిరాశ్రయులు వివిధ పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ శనివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కేరళ బయల్దేరి వెళ్తారు. అక్కడ కన్నూర్‌లో ల్యాండ్ అవుతారు. అక్కడి నుంచి కొండచరియలు విరిగిపడిన ప్రాంతానికి వెళ్లి అక్కడి పరిస్థితిని సమీక్షించనున్నారు. అనంతరం ప్రమాద బాధితుల్ని మోదీ పరామర్శించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు గురువారం వెల్లడించాయి. కాగా, వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. పరిహారం పెంచాలని, సమగ్ర పునరావాస ప్యాకేజీని ఇవ్వాలని ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు లోక్‌సభలో కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ వయనాడ్ పర్యటకు ప్రాధాన్యత సంతరించుకుంది. గత నెల 30వ తేదీన భారీ వర్షాల కారణంగా వయనాడ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీగా కొండచరియలు విరిగిపడిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విపత్తులో చూరాల్‌మాల్ పట్టణం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. సుమారు 417 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. వందల సంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారు. వారంతా ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. 10 వేల మందికిపైగా బాధితులు రిలీఫ్ సెంటర్లలో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు బుధవారం లోక్‌సభలో జీరో అవర్‌లో వయనాడు అంశంపై వాడి వేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. వయనాడ్ ప్రజలకు నష్ట పరిహారం ప్రకటించాలని మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విపత్తు సంభవించిన ప్రాంతాల్లో తాను పర్యటించానన్నారు. ఈ విపత్తులో మొత్తం కుటుంబం కుటుంబమే తుడుచు పెట్టుకుని పోయిందన్నారు. ఇక కొన్ని చోట్ల అయితే కుటుంబంలో ఒక్కరు మాత్రమే మిగిలారని చెప్పారు. అదీ కూడా ఇంట్లో పెద్ద వారు లేకుంటే చిన్నారుల్లో ఒక్కరే మిగిలి ఉన్నారని... ఇటువంటి ఘటనలు వయనాడ్ జిల్లాలో కోకొల్లలుగా ఉన్నాయని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీతోపాటు ప్రియాంక గాంధీ ఇటీవల వయనాడ్ జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవల కీలక ప్రకటన చేశారు. భారీ వర్షాలు, వరదలపై కేరళ ప్రభుత్వాన్ని ముందే హెచ్చరించామని చెప్పారు. కానీ కేరళ ప్రభుత్వం తమ హెచ్చరికలను బేఖాతరు చేసిందన్నారు. దీనిపై కేరళ సీఎం పినరయి విజయ్ స్పందించారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి హెచ్చరికలు జారీ చేయలేదన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేరళ సీఎం ఖండించారు.

## సాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం

నల్లగొండ,ఆగస్ట్8: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతున్నది. దీంతో 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. 22 గేట్లు 5 అడుగులు, 4 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి నీటిని విడిచిపెడుతున్నారు. సాగర్‌లోకి 2.53 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. 2.69 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగుకాగా ప్రస్తుతం 585.30 అడుగులుగా ఉన్నది. ప్రాజెక్టు గరిష్ట నీటి నిల్వ 312.50 టీఎంసీలు కాగా, ఇప్పుడు 298.30 టీఎంసీలుగా నమోదయింది. సాగర్ నుంచి భారీగా వరద వస్తుండటంతో దిగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు పూర్తిగా నిండింది. జలాశయంలోకి 2.57 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 11 గేట్ల ద్వారా 2.30 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా, ప్రస్తుతం 167.9 అడుగుల వద్ద ఉన్నది. 45.77 టీఎంసీలకుగాను 35.50 టీఎంసీల నీరు నిల్వ ఉంది.
నాగార్జునసాగర్ వద్ద సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలిపోయింది. ఆగస్టు 1న జరిగిన ఈ ఘటనను అధికారులు గోప్యంగా ఉంచారు. కార్మికులు షిఫ్టు మారే సమయంలో ఈ ఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పింది. సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలడంతో పంప్ హౌస్ క్షణాల్లో జల దిగ్బంధమైంది. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాల కోసం సుంకిశాల పథకం చేపట్టారు. సొరంగాల్లోకి జలాలు రాకుండా రక్షణగా రిటెయినింగ్ వాల్ నిర్మించారు. సాగర్ జలాశయం డెడ్ స్టోరేజీ నుంచి జలాల తరలింపునకు సుంకిశాల పథకం చేపట్టారు.

# జిఎస్టీ కుంభకోణంలో సిఐడి దూకుడు

కమిషనర్ ఎస్‌వి కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబు, ఫ్లియాంటో టెక్నాలజీస్ కంపెనీ నిర్వాహకులకు నోటీసులు అందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. స్పెషల్ ఇనిషియేటివ్స్ వాట్సాప్ గ్రూపు ద్వారా సోమేశ్ కుమార్ సర్వీస్ టాక్స్ అధికారులు విశ్వేశ్వరరావు, శివరామ ప్రసాద్, శోభన్ బాబులకు ఆదేశాలు ఇచ్చినట్లు సిఐడి అధికారులు ఆధారాలను సేకరించినట్లు చెబుతున్నారు. కమర్షియల్ టాక్స్ సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ డైరెక్టర్ రవి కనూరి అందించిన ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా దర్యాప్తును సిఐడి అధికారులు చేపట్టారు. ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ చెల్లింపుల్లో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ సహా 75 కంపెనీలకు లబ్ది చేసినట్లు ఆధారాలను సేకరించారు. ఈ కుంభకోణంతో ప్రభుత్వ ఖజానాకు సుమారు 1000 కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు సిఐడి అధికారులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. సిఐడి దర్యాప్తు ముమ్మరం అయితే కీలక అంశాలు వెలు గులోకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ కేసును సిఐడి అధికారులు ప్రత్యేకంగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభు త్వం కూడా ఈ కేసుపై సీరియస్ గానే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పెద్దలు ఈ కేసు విషయంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసు కుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లేలా చేశారని ప్రభుత్వం భావించిన నేపథ్యంలోనే దీనిపై విచారణ చేపట్టింది. వీలైనంత వేగంగా విచారణ పక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు
ఉన్న నేపథ్యంలో సిఐడి అధికారు లు దూకుడు పెంచారు. కొద్దిరోజుల్లోనే నోటీసులు అందించి వారిని విచారించేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. సదరు అధికారుల ను విచారించిన తర్వాత కీలక అంశాలు బయటపడే అవకాశం ఉందని చెబుతున్నారు.

# బంగ్లాలో కొనసాగుతున్న అనిశ్చితి

ఢాకా,ఆగస్ట్8: రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. శాంతి భద్రతలు ఇంకా అదుపులోకి రాలేదని సమాచారం. దీంతో అనేక మంది పౌరులు వీలైనంత త్వరగా దేశాన్ని వీడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే వేలాదిమంది భారత సరిహద్దులకు చేరిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ బంగ్లాలోని భారత దౌత్యాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. వీసా దరఖాస్తు కేంద్రాలను నిరవధికంగా మూసివేశారు.
ఈమేరకు భారత వీసా కోసం దరఖాస్తు చేసుకునే ఆన్‌లైన్ పోర్టల్‌లో సందేశం పెట్టారు. 'బంగ్లాదేశ్ వ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తు సెంటర్లను తదుపరి నోటీసులిచ్చేంతవరకు మూసివేస్తున్నాం. అస్థిర పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. తదుపరి దరఖాస్తు తేదీపై ఎస్ఎంఎస్ ద్వారా సమాచారమిస్తాం' అని అందులో వెల్లడించారు. అనిశ్చితి నేపథ్యంలో బంగ్లాదేశ్ లోని భారత హైకమిషన్, కాన్సులేట్‌లో పనిచేసే అత్యవసర విధుల్లో లేని సిబ్బంది, వాటి కుటుంబాలను ఇప్పటికే ఢిల్లీకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే, దౌత్యవేత్తలు మాత్రం బంగ్లాలోనే ఉంటారని, దౌత్య కార్యాలయాలు యథావిధిగా పనిచేస్తాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే తాజాగా వీసా సెంటర్లను మూసివేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌కు ఢాకాలో హైకమిషన్‌తో పాటు చిట్టగాంగ్,
రాజ్‌షాహీ, ఖుల్నా, సిల్‌హెట్ నగరాల్లో కాన్సులేట్లు ఉన్నాయి. ఇదిలాఉండగా.. బంగ్లాలో ఉద్రిక్తతల దృష్ట్యా ఒడిశా తీరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. 480 కిలోమీటర్ల తీర ప్రాంతంలో పటిష్ట నిఘాను ఏర్పాటుచేశారు. చిన్న బోట్లతో బంగ్లాదేశీయులు అక్రమంగా ప్రవేశించే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందుజాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అల్లర్ల సమయంలో కొందరు నేరస్థులు బంగ్లా జైళ్ల నుంచి బయటకు వచ్చినట్లు ఒడిశా పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది.

# రేషన్ కార్డుల జారీ కోసం కేబినేట్ సబ్ కమిటీ

**హైదరాబాద్,ఆగస్ట్8(అక్షరం న్యూస్):**
కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల జారీ కోసం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటైంది. పౌరసఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఛైర్మన్‌గా, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేశారు. ఇటీవల కేబినెట్ నిర్ణయం మేరకు సీఎస్ శాంతి కుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల జారీకి అర్హతలు, విధివిధానాలను మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు చేయనుంది. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు వేర్వేరుగా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. రేషన్ కార్డుల కోసం వార్షికాదాయం, భూ పరిమితి తదితర అంశాలపై సబ్ కమిటీ అధ్యయనం చేయనుంది.

# అక్షరం ఎఫెక్ట్...

-దట్టంగా పెరిగిన చెట్ల పొదలు, ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారులు కథనానికి స్పందన...
-రోడ్డును కమ్మేసిన ముళ్లచెట్లను తొలగించాలనే కథనానికి కదిలిన అధికార యంత్రాంగం...
-దట్టమైన పొదలను డోజర్ తో తొలగించిన గ్రామపంచాయతీ కార్యదర్శి...





**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు8/అక్షరం న్యూస్...**
మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నకిష్టపురం నుండి సత్యనారాయణపురం రహదారి ఇరుపక్కల ఎపుగా దట్టంగా పెరిగిన చెట్ల పొదలు ప్రమాదలకు నిలయంగా మారాయి అని అక్షరం దినపత్రిక లో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికార యంత్రాంగం.ఎదురేదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,నిత్యం వందల సంఖ్యలో ప్రతిరోజూ ఉదయాన్నే ప్రభుత్వ మరియు ప్రయివేటు ఉద్యోగస్తులు, మహిళలు, విద్యార్థులు, రైతులు, ఈ రహదారి నుండే వెళ్తుండటం,దట్టమైన మొక్కలు పెరిగిపోయి దానికి తోడు ప్రమాదకరంగా ఉన్న మూలమలుపులతో ప్రయాణం చాలా ఇబ్బందికరంగా మారిందని,ఇప్పటికే అనేక సార్లు ఈ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడమే కాకుండా జీవితాంతం అంగవైకల్యం ఏర్పడి కుటుంబానికి తీరని బాధలు మిగిల్చిన సందర్భాలు ఉన్నాయని,రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టాలు సంభవించే ముందు అధికారులు రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరుపక్కల విస్తరించిన ముళ్లచెట్లను తొలగించాలని ప్రజలకు తోడుగా ఉంటూ సమస్యను అక్షరం దినపత్రికలో ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించిన ఎంపీడీఓ మంగమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి సరిత సహకారం తో డోజర్ తో మూళ్ళ పొదలను తొలగించారు. ప్రమాదకరంగా ఉన్న మూళ్ళ పొదలను తొలగించుటకు అక్షరం దినపత్రిక యాజమాన్యం, రిపోర్టర్ చేసిన కృషిని ప్రజలు, ఉద్యోగస్తులు, రైతులు, విద్యార్థులు అభినందిస్తు, కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన విద్యుత్ ఏఈ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 08 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ శివారులో ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఆవు మృతి చెందిన స్థలాన్ని రామగిరి విద్యుత్ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. బుధవారం ట్రాన్స్ ఫార్మర్ ఎస్.ఎస్-6(63 కె.వి) వద్ద రైతు కొవ్వూరి సురేష్ కు చెందిన రూ.60 వేల విలువ చేసే ఆవు మృతి చెందిన విషయం విదితమే. ఈయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ ఉప్పు శ్రీనివాస్, లైన్ మెన్ పల్లె సదానందం, జెఎల్ఎంలు తిప్పిరిశెట్టి రమేష్, ఈశ్వరోజు ప్రభాకర్ లు ఉన్నారు.

## పోస్టల్ శాఖలో ప్రమాద బీమా కుటుంబానికి ధీమా

### గ్రామస్తులకు ఉచితంగా ప్రమాద పాలసీలు చేయించిన మాజీ ఎంపీటీసీ సోమన్ గుర్తి శ్రీనివాస్



**వికారాబాద్, 08ఆగస్టు, (అక్షరం న్యూస్ )**
తపాలా శాఖలో అత్తకువ ప్రీమియంతో ప్రమాద బీమా పాలసీలు అందుబాటులో ఉన్నాయని వికారాబాద్ పోస్టల్ డివిజన్ ఇన్స్పెక్టర్బాలకృష్ణ తెలిపారు. బుధవారం వికారాబాద్ జిల్లా కోడూరు మండల పరిధిలోని కండ్ల పల్లి గ్రామంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో బీమా పాలసీల మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సోమన్ గుర్తి శ్రీనివాస్ గ్రామస్తులకు 105 మందికి పాలసీ ప్రీమియం కట్టి గ్రామంలో ఎవరైనా ప్రమాదానికి గురి అయితే భరోసాగా ఉంటుందని పాలసీ ప్రీమియం కట్టినట్లు తెలిపారు. తపాలా శాఖ లో అతి తక్కువ ప్రీమియంతో ప్రమాద బీమా అందుబాటులో ఉందని, గ్రామస్తులు వారి వద్దకు వచ్చే తపాలా శాఖ ఉద్యోగులకు సహకరించి ప్రమాద బీమా పాలసీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అతి తక్కువ ప్రీమియంతో పది లక్షల నుంచి 15 లక్షల రూపాయల బీమా వర్తిస్తుందని, ఇది ఒక తపాలా శాఖలో మాత్రమే తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్న బీమా పాలసీ అని తెలిపారు. ఇప్పటికే ప్రమాదం బారిన పడి, మృతి చెందిన వారికి గాయపడిన వారికి పోస్టల్ అధికారులు బీమా పాలసీల చెక్కులు అందజేశారని, అందుకే ప్రతి ఒక్కరు గ్రామంలో ఇలాంటి పాలసీలను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కండ్లపల్లి మాజీ ఎంపీటీసీ సోమన్ గుర్తి శ్రీనివాస్,సురేందర్ గౌడ్, ఐపిబిపి మేనేజర్ క్రాంతికుమార్, అసిస్టెంట్ మేనేజర్ హర్ష, ఎంఓ బీరయ్య, స్థానిక తపాలా పోస్టుమాస్టర్ బాదాం రాఘవేందర్ గ్రామస్తులు, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి.

### ధరణి భూ సమస్యలు పరిష్కరించాలి.
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం బాల్ నరసింహ్మ

**నాగర్ కర్నూల్ జిల్లా /తెల్కపల్లి /ఆగష్టు 8(అక్షరం న్యూస్ )**
భారత కమ్యూనిస్టు పార్టీ తెలకపల్లి మండల నిర్మాణం కౌన్సిల్ సమావేశం తెలకపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ హాజరై మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసే పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ తెలుకపల్లి మండలానికి ఘనమైన చరిత్ర సిపిఐ పాత్రని ఆయన అభినందించారు. గ్రామ గ్రామాన సిపిఐ శాఖ సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు గా కొనసాగుతూనే ప్రజా సమస్యల పైన పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. ప్రధానంగా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ 15వ తేదీ నాటికి క్రాప్ లో తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొంతమంది రైతుల పేర్లు తప్పుగా ఉన్నాయని రుణమాఫీ కాలేదని చాలామంది రైతులు ఆవేదన చెందుతున్నారు. కాబట్టి బ్యాంకులలో అప్పు తీసుకున్న రైతులందరికీ రేషన్ కార్డుకు సంబంధం లేకుండారుణమాఫీ వర్తింపజేసే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా ధరణి సమస్యలో ఉన్న భూములు తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం రెవెన్యూశాఖ



అధికారులను ఆదేశించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్ జిల్లా నాయకులు శంకర్ గౌడ్ మండల సిపిఐ కార్యదర్శి రవీందర్ మండల సమితి సభ్యులు విష్ణు డి బిచ్చయ్య యువజన నాయకులు అంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాడార్ స్టేషన్ నిర్వహణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన ప్రజా సంఘాల నాయకులు



వికారాబాద్ జిల్లా దామగుండం లో రాడర్ స్టేషన్ నిర్వహణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వికారాబాద్ జిల్లా అదనప కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసిబుధవారం పలు ప్రజాసంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ నాయకులు మల్లేష్, నాయకురాలు గీత మహేందర్ మాట్లాడుతూ పూడూరు మండలం దామగుండం అడవిలో 2900 ఎకరాల భూమిని రాడార్ స్టేషన్ %ూఖీ% నిర్మాణానికి కేటాయించడం జరిగింది. ఈ అడవిలో 12 లక్షల చెట్లను తొలగించడానికి జరుగుతున్న ప్రయత్నాలు వెంటనే రద్దు చేయాలని,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటాలని పిలుపునివ్వడం సంతోషకరం కానీ ప్రాజెక్టుల పేరుతో అనేక ఔషధ గుణాలు కలిగిన 12 లక్షల చెట్లను తొలగించడం కోసం తీసుకున్న నిర్ణయం చాలా బాధాకరం అదేవిధంగా వీఎల్ఎఫ్ వల్ల 60 నుండి 70 కిలోమీటర్ల దూరంలో రేడియేషన్ ప్రభావం ఉండటం చేత వికారాబాద్ జిల్లా భవిష్యత్తు ప్రమాదంలో పడనుంది కాబట్టి ఈ ప్రాంతంలో నేవీ ఆర్డర్ స్టేషన్ కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చినటువంటి అనుమతులను అన్నిటిని రద్దు చేసి దామగుండం అడవిని
కాపాడగలరని కోరారు.ఈ కార్యక్రమంలో దామగుండం అడవి నివాసి సత్యానంద స్వామి, %ూ×ఖమీ% నాయకులు రాములు, %ూణూఖ% జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, %ూూఔ% నాయకులు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# చాలి చాలని జీతాలతో ఇబ్బందుల్లో గ్రామపంచాయతీ కార్మికులు...

-గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి...
-మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి...
-పంచాయతీ కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలి...
-కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి...
-కనీస వేతనం రు. 26 వేలు ఇవ్వాలి...
-కందునూరి శ్రీనివాస్ సీఐటీయూ మండల కార్యదర్శి...

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు8/అక్షరం న్యూస్...**
గ్రామాల్లో చెత్త చెదారం తొలగించటంతోపాటు, డ్రైనేజీ నిర్వహణ, హరిత హారం మొక్కల సంరక్షణ, ఇంటింటి చెత్త సేకరణ, విద్యుత్ దీపాల నిర్వహణ, తాగునీటి సరఫరా, గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేసే కార్మికులను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, చాలి చాలని జీతాలతో గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని సీఐటీయూ గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఒక్కరోజు సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల కేంద్రంలో ఇరవై గ్రామ పంచాయతీల కార్మికులు సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి నినాదాలు చేస్తూ ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. అనంతరం కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ,గ్రామపంచాయతీ కార్మికుల




డిమాండ్లు తక్షణమే పరిష్కారం చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్ ని సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రు.26 వేల రూపాయలు ఇవ్వాలని,అవి కూడా బ్యాంకు ద్వారా ఇవ్వాలని,పిఎఫ్ఎస్ సౌకర్యం కల్పించాలని, బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో మంగమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు పిడమర్తి దాసు,కార్యదర్శి దస్తగిరి, అశోక్,వీరస్వామి, నరేష్,సతీష్, ప్రభాకర్, బంగారయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలి...

## ఏఐటీఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు జీ. సక్రు...

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు8/అక్షరం న్యూస్...**
ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలని ఏఐటీఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు జి. సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా,గార్ల మండలం లోని కొమరం భీం విగ్రహం వద్ద ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కార్యవర్గ సభ్యులు జీ. సక్రు మాట్లాడుతూ,స్వాతంత్ర్య భారత దేశంలో ఆదివాసీ గిరిజన ప్రజలు ఇంకా సమానత్వం కోసం, హక్కుల కోసం,పోరాటాలు చేస్తూ,భూమి కోసం,భుక్తి కోసం,వివక్ష లేని సమాజం కోసం ఇంకా ఉద్యమిస్తూనే ఉన్నారనీ అన్నారు. గిరి పుత్రులు,వనవాసీలు ప్రత్యేకమైన ఆచార, సంస్కృతీ,సాంప్రదాయాలను కల్గి, ప్రకృతితో పెనవేసుకపోయిన జీవనవిధానాన్ని కల్గి,ఏజెన్సీ ఏరియాలలో నివసిస్తూ,పాశ్చాత్య సమాజ పోకడలో అంటరానివారిగా,అస్పృశ్యులుగా,వెనుకబడినవారిగా పరిగణించబడుతూ,చట్టాలెన్ని ఉన్నా,ఇంకా అసమానతకు,వివక్షకు లోనవుతూ,రాజ్యాంగఫలాలకు ఆమడ దూరంలోనే ప్రస్తుత ప్రభుత్వ పాలకుల పాలనలో నెట్టివేయబడుతుండటం హేయమైన చర్యనీ,వీటన్నింటికీ వ్యతిరేకంగా, దేశంలో ఆదివాసీ ప్రజలంతా సంఘటితమై పోరాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని అన్నారు. ఉన్నతమైన,నిరాడంబరమైన, ప్రకృతి పరిరక్షణే మరమావధిగా గల సంస్కృతీ,సాంప్రదాయాలు,ప్రత్యేక వేషధారణ,భాష ఉండిన ఆదివాసీల వైవిధ్య పరిరక్షణకు గాను మరియు ఆదివాసీల ఉనికి, మనుగడ,హక్కుల పరిరక్షణకు గాను ప్రపంచవ్యాప్తంగా ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరపాలని ఐక్యరాజ్యసమితి 1994 లో ప్రకటించిందని తెలిపారు. ఆనాటి నుంచి ఆగష్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ దినోత్సవం జరుపబడుతూ,ఆదివాసీల హక్కుల పరిరక్షణకు నూతన మార్గాల అన్వేషణ, సంస్కృతీ, సాంప్రదాయ




విశిష్టతను చాటి,వారి విద్య,వైద్య,భూ హక్కుల సాధన,మౌలిక వసతుల కల్పనా దిశగా భారతదేశమంతా చర్చించుకునే దినంగా,ఓ ప్రత్యేకత కల్గి ఉందని అన్నారు. ఇలాంటి ఈ ఆగష్టు 9,ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా,ప్రతీ పల్లె మొదలు,పట్టణం వరకూ రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని, అలాగే ప్రతీ ఆదివాసి వ్యక్తిని,ఈ కార్యక్రమంలో భాగస్వామిని చేసే విధంగా ఆగష్టు 9న సెలవు దినంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ, ప్రశాంత్, మంగయ్య, కిషన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్స్ హమాలీ కార్మికులకు కుదిరిన ఒప్పందం.

### సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి.
### ప్రభుత్వానికి ఏ.ఐ.టీ.యూ.సీ డిమాండ్.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 8, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోనీ ఫెర్టిలైజర్స్ దుకాణాల లో ఎగుమతి,దిగుమతి పనులు చేసే హమాలీ కార్మికులకు నూతన ఒప్పందం జరిగిందని ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ తెలిపారు.ఈ ఒప్పందం 2026 వరకు అమలు లో ఉంటుందని,పాత రేట్లపై 20 శాతం నూతన రేట్లును పెంచినట్లుగా తెలిపారు.ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బీమా సౌకర్యం వర్తించే విధంగా చర్యలుతీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కూలి రేట్లు ఒప్పందం కొరకై జరిగిన చర్చల్లో యూనియన్ ప్రతినిధులు కడారి సునీల్, కుడిదల రమేష్, మామిళ్ల లచ్చయ్య,చొప్పరి అంజయ్య తాత, రవి, చొప్పరి చంద్రయ్య, మామిళ్ళ పోచాలు రేగుల శ్రీనివాస్ శ్రీ రాజన్న రాజు చిలక రవి పాల్గొనగా ఫర్టిలైజర్స్ యజమానుల తరఫున మట్ట శ్రీనివాస్ రెడ్డి.జి మల్లారెడ్డి వి తిరుపతిరావు వి రవీందర్ రావు సిరిపురం రమేష్.పి ఆఘ రెడ్డి జె.రాజమౌళి ఏ సదానందం కాట శ్రీనివాస్ గుర్రం సంతోష్ రెడ్డి. పన్నాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు. కూలి రేట్ల ఒప్పందానికి,సహకరించిన యజ మానులకు ఏ.ఐ.టీ.యూ.సీ తరఫున కడారి సునీల్ కృతజ్ఞతలు తెలిపారు.





## రత్నాపూర్ లో సింగరేణి సోలార్ లైట్ల బిగింపు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 08 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సోలార్ లైట్లను గురువారం యాజమాన్యం బిగించింది. ఓసీపీ-1 ప్రజాభిప్రాయ సేకరణ లో భాగంగా రెమిడేషన్ ప్లాన్ కింద ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు, ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్, రెమిడేషన్ ప్లాన్ చైర్మన్ నలజాల రాధాకృష్ణ సోలార్ లైట్లను మంజూరు చేశారు. ఈ పనులను ఎన్విరోల్మెంట్ ఆఫీసర్ కొలగూర కిషన్ పర్యవేక్షిస్తున్నారు. గ్రామంలో వివిధ దేవాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల వద్ద, వీటిని బిగించారు. సింగరేణి యజమాన్యంకు తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో అండ్ క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలి, నెలకు 12000 రూ., ఇచ్చి ఆదుకోవాలి

**ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శివ శంకర్.**

**నాగర్ కర్నూల్ ఆగష్టు 8(అక్షరం న్యూస్ )**

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని ఏఐటియసి జిల్లా కార్యదర్శి ఎం శివ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ తాలూకాలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆటో స్టాండ్ దగ్గర ఆటో డ్రైవర్ లతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎం శివ శంకర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలోని ఆటో అండ్ క్యాబ్ డ్రైవర్ లా బతుకులు మహాలక్ష్మి పథకం పేరు మీద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల మంది ఆటో డ్రైవర్ కార్మికులు తమ కుటుంబాలు గడవాలంటే ఆటోని నమ్ముకుని జీవిస్తున్న ఆటో కార్యం కూడా పరిస్థితి చాలా ఘోరంగా తయారైందని అన్నారు, తెలంగాణ వ్యాప్తంగాఆటో అండ్ క్యాబ్ రావాలి అను ప్రభుత్వం ఆదుకోవాలి, ఆటో డ్రైవర్ 12000 ఇచ్చిఆదుకోవాలనిఆటో అండ్ క్యాబ్ డ్రైవర్ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. స్కూలు ఆటో మరియు వ్యాన్ పై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలనిమహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలని యాక్సిడెంట్ బీమా ను,రూపాయలు 10 లక్షలకు పెంచాలి, సాధార మరణాలకు వర్తింపజేయాలి, 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన




కార్యదర్శి, టి కిరణ్ కుమార్, ఎం శివశంకర్, ఏంటి సి జిల్లా నాయకులు ఎండి యూసుఫ్,కొల్లాపూర్ ఆటో యూనియన్,డైవర్స్,తదితరులు పాల్గొన్నారు,

# సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్ ) లక్ష్యాన్ని పూర్తి చేయాలి.

అదనపు కలెక్టర్ కె సీతారామారావు.
సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాన్ని చేరుకొని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం.
ప్రతి మిల్లు నుండి రోజుకు రెండు ఏసీకేల బియ్యాన్ని ఎఫ్సిఐకి అందించాలి.





**నాగర్ కర్నూల్ ఆగష్టు8( అక్షరం న్యూస్)**

సెప్టెంబర్ 30లోపు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్ ) లక్ష్యాన్ని పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు రైస్ మిల్లర్లకు ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో , రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో 2023-24 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ%ౌ %రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని త్వరిత గతిన మిల్లింగ్ చేసి ఎఫ్సీఐకు బియ్యం నిల్వలు అందించేలా రైస్ మిల్లర్లు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువులోగా సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ డెలివరీ చేయాలని ఆదేశించారు.ప్రతిరోజు ప్రతి రైస్ మిల్ రెండు ఎసికెల బియ్యాన్ని అందజేయాలని ఆదేశించారు.ఇట్టి విషయమై అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైస్ మిల్లుల వారీగా పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలని అధికారులకు తెలిపారు. మిల్లర్లు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరపాలన్నారు. ఇంకా ఇవ్వాల్సిన సీఎంఆర్ మేరకు రోజువారి ప్రణాళికతో మిల్లింగ్ జరిపి డెలివరీ చేయాలని మిల్లర్ల కు సూచించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాన్ని చేరుకొని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, నిర్ణీత సమయంలోగా అందజేయని వారిపై 6ఏ కింద కేసులు బుక్ చేస్తామని, మిల్లును బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.49048 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వాల్సి ఉండగా 10730 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యాన్ని నేటి వరకు అందించగా 38318 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యం ఇంకా రావాల్సి ఉందని తెలిపారు. ఇప్పటివరకు 21.88 శాతం మాత్రమే సీఎంఆర్ పూర్తయిందని, మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, డిఎం ఆఫీస్ ఏయం రాజేందర్ జిల్లాలోని రైస్ మిల్లర్లు డిటిఎస్లు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం, దోమల నివారణ చర్యలు పాటించుదాం.

**డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ప్రభుత్వ వైద్యులు...**






**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు 8/అక్షరం న్యూస్...**

ప్రజలు తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుతూ, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, పెద్దకిష్టపురం లో మాజీ ఎంపీపీ కృష్ణతారా బాయి జ్ఞాపకార్థం, సామాజికవాది గంగావత్ రాంసింగ్ నాయక్ సహకారంతో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం. వైద్య శిభిరంలో
అత్యధిక సంఖ్యలో పెద్దకిష్టపురం గ్రామ ప్రజలు,వృద్ధులు, మహిళలు పాల్గొన్నారు. వైద్య శిబిరానికి హాజరైన వారిలో విషజ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలు సేకరణతో పాటు అవసరమైన మందుల పంపిణి చేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపుగా 250 మంది ప్రజలు హాజర్కైనారని తెలిపారు. అందులో ముఖ్యంగా గ్రామంలో 23 మంది జ్వరాలతో,11మంది విరోచనాలతో, మిగత వారు ఒళ్లు, కీళ్ల నొప్పులు, బిపి, షుగర్, చిన్న పిల్లల సమస్యలు, మహిళల సమస్యలతో బాధపడుతున్న వారిని పరిక్షలు నిర్వహించిన అనంతరం బి ఎస్, ఆర్ డి టి పరిక్షలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి, గార్ల మండల సివిల్ ఆసుపత్రులకు సిఫార్సులు చేయటం జరిగిందని వైద్య సిబ్బంది తేలిపారు. ఈ కార్యక్రమానికి గంగవత్ రాంసింగ్ గ్రామప్రజలకి ఉచిత ఇంజక్షన్స్, టాబ్లెట్స్ 50 వేల రూపాయలతో తెప్పించడం జరిగింది.అనంతరం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ మాట్లాడుతూ, డెంగీ, మలేరియ, టైఫాయిడ్, చికున్ గున్య,విరేచనాలు,వాంతులు వంటి ఆరోగ్య సమస్యలకు ముఖ్య కారణం ఈగలు, దోమలే అని అన్నారు. ముఖ్యంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, నీటి నిల్వలు లేకుండ చేసుకోవడంతో పాటు దోమలు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మన అందరి ఉందనిఅన్నారు. కాచి చల్లార్చిన నీటితో పాటు వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్, ఎం ఎల్ హెచ్ పి అనిల, కొమరాజు జగదీష్, దాసరి మధు, హరిప్రసాద్,రాజ్ కుమార్, చిట్టిబాబు, సి హెచ్ ఓ సక్కుబాయి, సూపర్వైజర్స్ ఇస్మాయిల్, విజయ లక్ష్మి , సుమతి,నవ్య, అనిలా, ఏ ఎన్ ఎం కామేశ్వరి,ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలక్షన్ కోడ్ వలన ఆగిన దళిత బందును తిరిగి ఎన్నికైన లబ్ధిదారులకు అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడి కి వినతి పత్రం అందజేసిన దళిత సంఘం నాయకులు**





**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 08 అక్షరం న్యూస్ :**

గత ప్రభుత్వం అయంలో చేపట్టిన రెండవ దళిత బంధు జిల్లా కలెక్టర్ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఎలక్షన్ కోడ్ వలన ఆపడం జరిగింది కాబట్టి ఇప్పుడు ఉన్న ప్రభుత్వం దళిత బంధు సంబంధించిన సమస్యలు పరిష్కరించి కలెక్టర్, ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి తో ఎన్నుకోబడిన లబ్ధిదారులకు దళిత బందును పథకాన్ని కొనసాగించాలని గురువారం దళిత బంధు నాయకులు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఇంచార్జ్ నరేంద్ర కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మంథని డివిజన్ దళిత బంధు అధ్యక్షులు ఊట్ల శ్రీను , డివిజన్ దళిత బంధు ఉపాధ్యక్షులు ఆర్ల స్వామి, డివిజన్ దళిత బంధు కోశాధికారి గద్దల శంకర్, కాదాసి తిరుపతి మహిళలు మౌటమ్ లక్ష్మి, మోదరి మంగమ్మ, అవునూరి రాజలింగు, దాసరి రామస్వామి, అంబటి కనకయ్య, ఇటుకల వెంకటేష్, మడిపల్లి కమలాకర్, కట్ట శ్రీను, అగ్గిమల్లె నరసన్న, నల్లాల లక్ష్మి, దూడపాక మల్లేష్, నర్సింగ్, దాసరి విష్ణు, రమేష్, ఐదు మండలాల దళిత బంధు నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేట్ ఓబి కంపెనీల ఇష్ట రాజ్యం

**-ముఖ్యమంత్రి మాటను బే ఖాతారు చేస్తున్నా వైనం**

**- బిజెపి మండల అధ్యక్షులు మొలుమూరి**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 08 అక్షరం న్యూస్:**

అర్జీ-3 డివిజన్ లో ఉన్న ప్రైవేటు ఓబి కంపెనీ యజమానుల ఇష్టారాజ్యం అవుతుందని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి మాటనే బే ఖాతారు చేస్తున్నారని బిజెపి రామగిరి మండల అధ్యక్షులు ములుమురి శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కంపెనీ లో ప్రైవేటు ఓబి కంపెనిల్లో వివిధ కంపెనీలో స్థానికులకు భూ నిర్వాసితులకు 90 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆర్డర్ ఇచ్చినా కూడా సింగరేణి యాజమాన్యం ఓబి కంపెనీలు పట్టించుకోకపోవడం బాధాకరం అని గ్రామాలలో చాలామంది ఉపాధి కోసం కంపెనీల చుట్టు తిరిగిన పట్టించుకునే నాయకుడే లేడని వారన్నారు సింగరేణి అధికారులు ఓబీ కంపెనీలు ముఖ్యమంత్రి మాటను కూడా బేకాతరు చేస్తూ వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వారికి సంబంధించిన కార్మికులను డ్రైవర్లను తీసుకొచ్చుకొని ఇక్కడ గ్రామలలో నివసిస్తున్న స్థానికులకు డ్రైవర్లకు కార్మికులకు సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదు ఈ కంపెనీల పైన కూడా సింగరేణి అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు భూములు కోల్పోయి ఇండ్లు కోల్పోయి సింగరేణి కంపెనీ అభివృద్ధి కోసం సర్వస్వం కూలిపోయిన వారికి ఉద్యోగ అవకాశాలు లేకపోవడం బాధాకరం ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం భూ నిర్వాసితులకు సింగరేణి ప్రభావిత గ్రామస్తులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కందుల రమేష్, రాసమల్ల రమేష్, రంగం మధు, తాళ్ల రాజయ్య, కృష్ణ, నరేష్, అశోకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామానికి లక్ష రూపాయలు సామాగ్రిని అందించిన యాదవ సంఘం నాయకులు కావటి రాజు



**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 08(అక్షరం న్యూస్ )**

ఓదెల మండలంలోని బయమ్మపల్లి పంచాయతీకి దాదాపు లక్ష రూపాయల సామాగ్రి బ్లీచింగ్ పౌడర్ మరియు బల్బ్ లు ఓల్డర్స్ అందిదిచించిన సొంత ఖర్చులతో అందించిన యాదవ సంఘ0 మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ ఈ సందర్భంగ రాజుయాదవ్ మాట్లాడుతూ గ్రామంలో ని గ్రామ ప్రజలు చాలామంది విడిదిపాలు వెలగడం లేదని చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని మరియు బావులలో బ్లీచింగ్ పౌడర్ చేయడం లేదని తన దృష్టికి తీసుకు రాగ దానిపై స్పందించి వెంటనే 2 బ్లీచింగ్ పౌడర్ బాగ్స్ మరియు 50 బల్బులు మరియు 20 ఓల్డర్స్ గ్రామ పంచాయతి కార్యదర్శి శ్రీను యాదవ్ కు సుమారు 10000=00 విలువ గల సామాగ్రిని అందజేయడం సంతోషకరంగా ఉందని ఈ నేపథ్యంలో ప్రజలందరూ ఈ వర్ష కాలం సీజన్ లో కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ఇంటిని ఇంటి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముక్యంగా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపినారు ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనుయాదవ్ మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీ కి సామాగ్రి అందించినందుకు కావటి రాజుయాదవ్ కి మా గ్రామ ప్రజల తరుపున మరియు గ్రామపంచాయతీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు అన్నారు గ్రామపంచాయతీ అభివృద్ధి గ్రామపంచాయతీ ప్రజల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు గ్రామపంచాయతీ తరుపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ మాజీ సర్పంచులు టేలుచూరి కొమురయ్య పడాల రాజు పంచాయతీరాజ్ కార్యదర్శులు భాను ప్రసాద్ శ్రీను యాదవ్ వేణు కారోబార్ బాకారం కుమారస్వామి యాదవ్ మరియు సబ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ సృజన ఏఎన్ఎం మాధవి నాయకులు శ్రీనివాస్ రెడ్డి గాలి రాజు యాదవ్ సంపత్ రెడ్డి మద్దూర్ లింగయ్య గాలి చేరాలు యాదవ్ గిరాం చందర్రావు మద్దూర్ కొమురయ్య యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



# రేపటి నుంచి ఎన్టిపిసి లో రెండు రోజులపాటు జాతీయస్థాయి కళోత్సవాలు

**-పలురంగాల ప్రతిభావంతులకు 'నల్లవజ్రం' పురస్కారాలు**

**-ఇష్టా జాతీయ సమితి నాయకులు కె.స్వామి, దర్శకుడు దామెర శంకర్ పిలుపు**

**జ్యోతి నగర్ ఆగస్టు 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించాలని, మరుగున పడుతున్న కళను వెలికితీయాలని, వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన అతిరథ మహారథులను సత్కరించాలని, తెలుగు తేజాన్ని దశదిశలా చాటాలనే సత్సంకల్పంతో, సదాశయంతో ఏర్పడిన సంస్థ తారా ఆర్ట్స్ అకాడమీ అని ఇష్టా జాతీయ సమితి నాయకులు కె. స్వామి, ప్రముఖ కళాకారులు దామెర శంకర్ అన్నారు.
గురువారం ఎన్టీపీసీ-జ్యోతి నగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రఖ్యాత కళామందిరం హైదరాబాద్ త్యాగరాయగాన సభలో సంస్థ ఏర్పడిన నాటినుండి రాష్ట్రీయంగా, జాతీయంగా, అంతర్జాతీయంగా అనేక వేదికలపైన వందలాది మంది కళాకారులను పరిచయం చేసి, విభిన్న కళారూపాలను ప్రదర్శింపజేసిన సంస్థ తారా ఆర్ట్స్ అకాడమీ అని అన్నారు. అండమాన్ నుండి అమెరికాదాకా అనేకమంది కళాకారులను తీసుకువెళ్లి గొప్ప సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ప్రతిష్టాత్మక తానా మహాసభల్లో కూడా తారా ఆర్ట్స్ అకాడమీ తరపున కళా ప్రదర్శన ఇవ్వడం అంటే మన తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం అన్నారు. ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ ఈసారి ఆగస్టు 10, 11 తేదీల్లో మన ఎన్టీపీసీ టీటీఎస్ లోని ఈడిసి ఆడిటోరియంలో జాతీయస్థాయి కళోత్సవాలు నిర్వహించడానికి పూనుకోవడాన్ని అందరూ స్వాగతించాలన్నారు. సింగరేణి బిడ్డగా.. గోదావరిఖనివాసిగా గత 25 సంవత్సరాల నుండి కళాకారులుగా, కళాసేవకులుగా అనేక ప్రాంతాల్లో అవార్డులు అందుకున్న సంకె రాజేష్ మన ఊరి ఘనతను చాటి చెప్పటానికి, సింగరేణి ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేయడానికి ఈ కళోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఉత్సవాల్లో వివిధ రాష్ట్రాల నుండి కళా ప్రదర్శనలు నిర్వహించడంతోపాటు సింగరేణి ప్రాంతం నుండి ఎదిగినటువంటి సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు, మన నల్లబంగరు నేలతో పేగు బంధం, ఇతరత్రా అనుబంధం ఉన్న పలు రంగాల ప్రతిభావంతులను 'నల్లవజ్రం' అనే కీర్తి పురస్కారంతో సత్కరించి, గౌరవించుకునే ప్రత్యేక కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా గత 30, 40 ఏళ్లుగా అనేక రంగాల్లో కృషి చేసిన, చేస్తున్న సింగరేణి పారిశ్రామిక ప్రాంతం ప్రముఖులను ఎంపిక చేసి సన్మానించడం మహత్కార్యంగా అభివర్ణించారు. సింగరేణి అంటేనే సిరులవేణి, మట్టిలో మాణిక్యాలకు, కళా రత్నాలకు నిలయమైన భూమి అంటూ వందలాదిగా అనేకమంది, అనేక రంగాల్లో సేవలందిస్తున్నప్పటికీ.. అంతమందిని ఒకేసారి సత్కరించడం సాధ్యం కాదు గనుక ఈ ఏడు నుండి ప్రతియేటా 'నల్ల వజ్రం' పురస్కారాలు ఉంటాయని ప్రకటించారు. గౌరవ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, మేయర్ బంగి అనిల్ కుమార్ ఆశీస్సులు అందజేసి సంపూర్ణ సహకారం అందిస్తామని, అండదండలు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక రాజకీయ, కార్మిక నాయకులు, తమ సహాయ సహకారాలు అందించి, ఈ ఉత్సవాలను జయప్రదం చేయడం ద్వారా మన ఖని ఖ్యాతిని చాటాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మేకల శ్రీధర్ యాదవ్, ప్రముఖ కళాకారులు మేజిక్ రాజా, దయా నర్సింగ్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..

ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 8 (అక్షరంన్యూస్)



ఖమ్మం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ బీట్ పరిధిలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడతారని తెలిపారు. అనంతరం అశోక్ నగర్ కాలనీలో సైడ్ డ్రెయినేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత పాల్వంచలో సింథటిక్ టెన్నిస్ కోర్టును, ఐడీఓసీలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభిస్తారని తెలిపారు. 11:45 నిమిషాలకు ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు మండలంలో సీతారామ ప్రాజెక్ట్ 18ఎల్ కాల్వను పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత ఖమ్మం రూరల్ మండలంలోని టీఎన్జీఓస్ కాలనీలో చర్చిని ప్రారంభిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి

**- నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 08/ అక్షరం న్యూస్ : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబులు అన్నారు. గురువారం కోకాపేట్ ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ వ్యాధి నిర్మూలన పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్కూల్లో కానీ ఇంటి దగ్గర పరిసరాల పరిశుభ్రత శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వీధికుక్కల దాడి చేస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యార్థులకు వ్యాక్సిన్లు ఎలా తీసుకోవాలనే అంశంపై వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని వెల్లడించారు. విద్యార్థి దశ నుంచే పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉంటే విషజ్వరాలను ఎదుర్కోవడం సులువు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జీ.శివారెడ్డి, ఏ.దుర్గేశ్ యాదవ్, స్కూల్ ప్రిన్సిపాల్ అలివేలు, వార్డు ఆఫీసర్ రమేష్, సంప్రిత్, రాజశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి, ఏఎన్ఎం నిర్మల, బ్లూ క్రాస్ డాగ్స్ ఆఫీసర్ శానిటేషన్ మున్సిపల్ ఇన్చార్జి లచ్చిరాం, కోకాపేట్ శానిటేషన్ సూపర్‌వైజర్ మహిపాల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు

- **రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ఉన్న వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలి**
- **కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్స్ కౌన్సిలింగ్ చేసిన డిఎస్పీ: రెహమాన్**




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు. 08/ అక్షరం న్యూస్: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహిం చాలనే లక్ష్యంతో, ప్రజా శాంతికి భంగం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సస్పెక్ట్స్ మరియు రౌడీషీటర్స్ కు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్స్, సస్పెక్ట్స్ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంధి కలిగే లా ప్రవర్తిస్తే, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రవర్తన మార్చుకోకుండా ఎవరైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లేలా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడీయాక్టులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. నియమ నిబంధనలను పాటిస్తూ సత్ప్రవర్తనతో మెలుగుతున్న వారిపై ఉన్నతాధికారుల షీట్స్ ను తొలగించే విధంగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ రమేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 169మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి పొంగులేటి..

- **పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యమని వెల్లడి ...**
- **ఖమ్మం రూరల్ మండలంలో 169 మందికి లబ్ధి**
- **సాయి గణేష్ నగర్ లో తీజ్ సంబరాల్లో పాల్గొన్న శీనన్న**





ఖమ్మం/తల్లాడ ఆగస్టు 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్: అనారోగ్య సమస్యలతో ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్యచికిత్స పొందిన పేదవారికి ఆర్థిక తోడ్పాటునిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పంపిణీ చేశారు. గురువారం ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 169 మంది లబ్ధిదారులకు రామ్ లీలా ఫంక్షన్ హాల్లో రూ. 50లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకోసమే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తున్నానుని అన్నారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని, గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు నిధులు విడుదల చేయకుండా బీఆర్ఎస్ సర్కారు తాత్సారం చేసిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అలా ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో పెండింగ లో ఉన్న ఫైళ్లకు కూడా నిధులు మంజూరు చేసి.. చెక్కులను అందజేస్తున్నామని అన్నారు.తీజ్..జోష్: స్థానిక సాయి గణేష్ నగర్ లో గురువారం రాత్రి నిర్వహించిన బంజారాల తీజ్ వేడుకలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. కాసేపు వారితో కలిసి సంప్రదాయబద్ధంగా కోలాటమాడి.. అందరిలో జోష్ నింపారు. బంజారాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు రామ్మూర్తి నాయక్, భుజంగ రెడ్డి, వీరారెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, రవి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తోట ఆగయ్య తీట మాటలు మానుకో.. లేకుంటే తాట "తీస్తాం"

**-బిఆర్ఎస్ నాయకుని పై కాంగ్రెస్ నాయకుడు అన్నల్దాస్ భాను ఫైర్**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 8 (అక్షరం న్యూస్): తోట ఆగయ్య తీట మాటలు మానుకో లేకుంటే తాటతీస్తాం అంటూ కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ ఉపాధ్యక్షుడు అన్నల్దాసు భాను సిరిసిల్ల ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. ఈ సందర్భంగా అన్నదాసు భాను మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు లేదని అన్నారు. కేకే మహేందర్ రెడ్డి సిరిసిల్ల జిల్లా ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. కేటీఆర్ సిరిసిల్ల జిల్లా ఇవ్వడం కుదరదని మీడియా ముఖంగా చెప్పాడని అయినా జిల్లా ప్రజలు ఉద్యమించి రాజన్న సిరిసిల్ల జిల్లా సాధించుకున్నారని గుర్తు చేశారు. తోట ఆగయ్య గతంలో పద్మశాలీలను ఎస్సీలను అవమానపరిచిన చరిత్ర ఉన్నదని మండిపడ్డారు. కేకే మహేందర్ రెడ్డి పద్మశాలీలను ఎన్నడూ అవమానపరచలేదని అవమానపరిచినట్లు ఆయన మాటలను వక్రీకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరములలో బిఆర్ఎస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ గెలిస్తే సిరిసిల్ల ప్రజలకు నా చర్మము వొలచి చెప్పులు కుట్టిస్తానని వారానికి రెండు రోజులు సిరిసిల్లాలో ఉంటానని చెప్పి ఎనిమిది నెలల్లో ఐదు రోజులు కూడా సిరిసిల్లకు రాలేదని ఎద్దేవా చేశారు. ఇకనుండి కేకే మహేందర్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ ఉపాధ్యక్షులు అన్నల్దాస్ భాను తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు వంగ మల్లేశం గౌడ్, గంభీరావుపేట ప్రశాంత్ గౌడ్, గడ్డం కిరణ్, రెడ్డిమల్ల భాను, అల్లం సాయి, మొగిలి నాగరాజు, మార్గం లక్ష్మణ్, ఎండి రఫీక్, అకిని సతీష్, సోకల ప్రసాద్, ఎండి అఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పంచిన భూములు తిరిగి వాళ్లకే పంచాలి ..

- **నాదర్గుల్ రైతుల కోసం కావలసిన ప్రక్రియ ప్రారంభిస్తాం ...**
- **బాధిత రైతులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**





ఖమ్మం/తల్లాడ ఆగస్టు 8 (అక్షరంన్యూస్)

ఇందిరాగాంధీ కాలంలో భూమిలేని పేదలకు పంచిన భూములను తిరిగి అర్హులైన వారికే పంచుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ప్రగతిభవన్లో మాజీ ఎమ్మెల్యే కిచెన్న లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాదర్గుల్ కస్రా రైతులు డిప్యూటీ సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ కాలంలో తమకు సంక్రమించిన అసైన్డ్ భూములను.. తప్పుడు జిపిఏలు, కోర్టు ఉత్తర్వుల ద్వారా తమ భూములు కాజేసేందుకు కొందరు ప్రైవేటు వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని రైతులు డిప్యూటీ సీఎంకు వివరించారు. తప్పుడు పత్రాలతో బలవంతంగా భూముల నుంచి

తమను ఖాళీ చేయించాలని ప్రైవేట్ వ్యక్తులు ప్రయత్నించగా మా విజ్ఞప్తి మేరకు నాటి సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత ప్రైవేట్ వ్యక్తులు కొందరు అధికారులు, పోలీసుల సాయంతో తమను భూమి నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని వెయ్యి కుటుంబాలు ఈ భూమిపై ఆధారపడి ఉన్నాయని డిప్యూటీ సీఎంకు వివరించారు. బాధితులం అంతా నిరుపేదలము ఎస్సీ ఎస్టీ, బీసీ వర్గాలకు చెందినవారాము, హైకోర్టు, సుప్రీంకోర్టులకు తిరిగే శక్తులు తమ వద్ద లేవని డిప్యూటీ సీఎంకు వివరించారు.కాగా బాధితుల విజ్ఞప్తిని విన్న తర్వాత డిప్యూటీ సీఎం స్పందిస్తూ పేదల భూములు పేదలకే చెందాలి, మీ వద్ద ఉన్న సమాచారం రాతపూర్వకంగా ఇవ్వండి, మీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా సంబంధిత అధికారులకు లేఖ రాసి ప్రక్రియ ప్రారంభిస్తారని హామీ ఇచ్చారు. సమంత శాఖ మంత్రులు, ఉన్నతా ధికారులతో మాట్లాడి ప్రభుత్వపరంగా ఏం చేయాలో ఆ పనులు చేస్తానని భరోసా ఇచ్చారు.

# ఫలించిన సిపిఐ ఎం పోరాటం..

**ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నియమాకం**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 8 /అక్షరం న్యూస్ : నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి 200 పడకల ఆసుపత్రిలో వైద్యులు వైద్య సిబ్బంది కొరతతో ప్రభుత్వ వైద్యం పేదవాడికి అందని పరిస్థితి ఏర్పడ్డ తరుణంలో ధర్మాస్పత్రి పై దయ చూపండి అంటూ సిపిఐఎం చేసిన దశల వారి పోరాటం సత్ఫలితాలను ఇస్తుంది. ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోగా ఉన్న సిబ్బందిని కూడా బదిలీ చేయటం నిరసిస్తూ సిపిఐఎం ఆధ్వర్యంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కి వినతి పత్రం అందించడంతోపాటు ఆస్పత్రి ఎదుట నిరసన దీక్షకు సైతం దిగిన విషయం తెలిసిందే. అంతటితో ఆగకుండా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సందర్శనకు వచ్చిన కమిషనర్కు సైతం వినతి పత్రాన్ని అందించడంతో పాటు భద్రాచలం పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రులకు విన్నపించటం ఒకవైపున సామరస్యంగా ప్రభుత్వ పెద్దలను విన్నపించడంతోపాటు మరోవైపు ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించిన ఫలితంగా గురువారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పదిమంది వైద్యులను నియమించారు. గతంలో 30 పడకల ఆసుపత్రిగా ఉన్న భద్రాచలం ఏరియా ఆస్పత్రిని అప్పటి సీపీఐఎం ఎమ్మెల్యే కుంజ బుజ్జి నిధులతో 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేట్ చెయ్యగా తర్వాత కాలంలో సున్నం రాజయ్య నేతృత్వంలో 100 పడకల ఆసుపత్రిని 200 పడక ఆసుపత్రిగా అభివృద్ధి చేసి అన్ని పరీక్షల వసతులను కల్పించిన విషయం తెలిసిందే. గతంలో ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతూ కనీస వైద్యం కూడా అందించలేని పరిస్థితి ఏర్పడ్డ నేపథ్యంలో సిపిఐఎం ఆధ్వర్యంలో జరిగిన దశల వారి పోరాట ఫలితంగా గురువారం నుండి వైద్యుల నియామకం ప్రారంభం కావడంతో ఈ ప్రాంత ప్రజలు సిపిఐఎం పోరాటాలని అభినందిస్తున్నారు.పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది నియమించేంతవరకు పోరాటం ఆగదు గడ్డం స్వామి సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు నియమించడం అభినందించదగ్గ విషయం అదే సందర్భంలో ఇక్కడ ప్రజల అవసరాన్ని అనుగుణంగా పూర్తిస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బందిని నిర్మించేంతవరకు సిపిఎం పోరాడుతూనే ఉంటుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం కలిసి వచ్చే అన్ని పక్షాలతో కలిసి ఉద్యమించేందుకు సిపిఐ ఎం సిద్ధంగా ఉంది.

## తల్లి పాలు శిశువులకు శ్రేష్ఠకరం

- చాకుంట లో తల్లి పాల ఆవశ్యకత గూర్చి
- ఉపాధి హామీ పని చేసే మహిళలకు అవగాహన



చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 08 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం చాకుంట లో తల్లిపాల గురించి ఉపాధి హామీ పని చేసే మహిళలకు అవగాహన కల్పించారు. ఈ యొక్క అవగాహనా లో తల్లి పాల యొక్క ప్రాధాన్యం, తల్లి పాల యొక్క విశిష్టత, శిశువులకు తల్లి పాలే ఆరోగ్యానికి శ్రేష్ఠమైనవని వారికి వివరించారు. ఈ అవగాహనా కార్యక్రమం లో గ్రామకార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్, ఏఎన్ఎమ్,ఆశా వర్కర్ లు, ఐకేపీ సీఏ లు, అంగన్వాడీ టీచర్ లు, ఉపాధి హామీ వర్కర్ లు పాల్గొన్నారు.

## శిశువుల తల్లులకు పలు సూచనలు చేసిన వైద్యురాలు

**సూచనలు చేసిన వైద్యురాలు అశ్విత**



చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 08 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని వెదురుగట్ట గ్రామంలో శిశువుల తల్లులఇంటికి, గర్భిణీ ల ఇంటికి హౌజ్ డాక్టర్ అశ్విత సందర్శించారు. ఈ యొక్క సందర్శన లో తల్లి పాల విశిష్టత గూర్చి వారికి అవగాహన కల్పించారు. ముర్రు పాల గూర్చి కూడా వివరించారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎమ్ శిరీష్, అంగన్వాడీ టీచర్ లక్ష్మి నర్సమ్మ, ఆశా కార్యకర్త భాగ్య లక్ష్మి లు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే రామాలయం విస్తా కాంప్లెక్స్ ముంపుకు గురైంది.
- అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కారణంగా వర్షపు నీటి ముంపుకు గురైన పట్టణంలోని పలు కాలనీలు.
- డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలి. శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీలను నిర్మించాలి.
- వర్షపు నీటికి ముంపుకు గురయ్యే ప్రాంతాలను ముందస్తుగా గుర్తించాలి. తగు చర్యలు తీసుకోవాలి.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్.
- ముంపు కాలనీలను పర్యటించిన సిపిఎం బృందం.



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగస్టు 8/ అక్షరం న్యూస్ :

వర్షాలు తీవ్రంగా కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని గోదావరి ముంపు తో పాటు వర్షపు నీటి వరద ముంపు నుండి పట్టణ ప్రజలను రక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముంపు కాలనీలను సిపిఎం బృందం పరిశీలించింది.ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం ఫలితంగానే గత రాత్రి తెల్లవారుజాము నుండి భద్రాచలం పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా పట్టణంలోని పలు కాలనీల తో పాటు విస్టా కాంప్లెక్స్, అయ్యప్ప కాలనీ, అశోక్ నగర్ కొత్త కాలనీ లు ముంపుకు గురయ్యాయని ఆయన అన్నారు. కరకట్ట స్లూయిజుల వద్ద మోటార్లు వేయకపోవడం, లాకులు తెరవకపోవడంతో పట్టణం నుండి వచ్చిన భారీ వరద ముంపు కాలనీలను ముంచెత్తిందని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి వరద పెరిగే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ. ఎస్ . ఆర్ .కాలనీ లోని ముంపు ఇండ్లను సిపిఎం బృందం పరిశీలించింది. ఏ.ఎస్. ఆర్.కాలనీలో సుమారు 30 కుటుంబాలు వర్షపు నీటిలో మునిగాయని, ఇండ్ల నుండి బయటకు వచ్చే పరిస్థితి లేదని తక్షణమే వర్షపునీటిని తొలగించేందుకు గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలలో సరైన డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపు నీటి వరద కు కాలనీలు ముంపుకు గురవుతున్నాయని తక్షణమే శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ బృందంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు ఎం. నాగరాజు లు ఉన్నారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్ టోర్నీలో “బంగారు పతకం” సాధించిన భద్రాచలం క్రీడాకారిణి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 8 /అక్షరం న్యూస్ : హైదరాబాదులో నిర్వహించిన అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ టోర్నీలో భద్రాద్రి జిల్లా క్రీడాకారులు పదిమంది పాల్గొనగా ఆరుగురు పతాకాలు సాధించారని అథలేటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె మహిధర్ తెలిపారు. హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో బుధవారం జరిగిన పోటీల్లో జిల్లాకు మూడు బంగారు రెండు రజిత ఒక కాంస్య పతాకం దక్కాయని వెల్లడించారు. ఇందులో భద్రాచలం కు చెందిన ఎస్కే అమ్రీన్. శ్రీ తేజ లు జావెలిన్ త్రో లో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహీధర్ కోచ్ జన్ను గిరిప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు 8 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కాలనీలోని ఇళ్లల్లో నీటి నిలువలు కుండీలను నీళ్లను తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి.మాజీ సర్పంచ్ చెవుల మల్లేశం.ఆశా వర్కర్లు.అంగన్వాడి కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిరంతరం చేపట్టాలి

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 08/ అక్షరం న్యూస్ : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిరంతరం కొనసాగించి పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీ వై జంక్షన్ వద్ద నిర్వహించిన వన మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లార్డ్స్ కళాశాల రోడ్‌లో ఉన్న నీటి గుంతలో ఆయిల్‌బాల్స్ వదులుట, దోమ లార్వా నశించుటకు టెమిఫాస్ స్ప్రే చేయడం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శశాంక మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. ప్రతి మున్సిపాలిటి పరిధిలో పరిసరాలను పరశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోడ్ల పై నీరు నిల్వకుండా, దోమలు పెరగకుండా, ఖాళీ స్థలాలో పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనలను గుర్తించి తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలని వివరించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, మొక్కలు పెంచడంలో ముందుండేలా స్వచ్ఛదనం %-% పచ్ఛదనంపై అవగాహన కల్పించాలని వివరించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.శరత్ చంద్ర, 7 వ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య, డీఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ విద్యార్థులను సన్మానించిన ప్యాక్స్ చైర్మన్



కోహెడ/సిద్దిపేట,ఆగస్టు 08(అక్షరం న్యూస్)కోహెడ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదివి త్రిబుల్ ఐటీ బాసర లో సీట్లు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కోహెడ ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు శాలువతో ఘన సన్మానం చేసి వారికి ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాక్స్ చైర్మన్ దేవేందర్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,వారికి,వారి తల్లి తండ్రులకి,గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహామూద్ అలి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలందరూ పచ్చదనం పరిశుభ్రం మీద అవగాహన కలిగి ఉండాలి...





**స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో**

**ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి,**

**మొక్కలు నాటిన..సిడిఎంఏ వి.పి గౌతమ్**

ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 8 (అక్షరంన్యూస్)

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం సిడిఎంఏ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల మైదానంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిఎంఏ మాట్లాడుతూ, పిల్లలందరూ పచ్చదనం పరిశుభ్రం మీద అవగాహన కలిగి ఉండాలని, తమ ఇంటి పరిసరాల్లో ఎటువంటి చెత్తాచెదారం లేకుండా ఉంచుకునేలా వారి తల్లిదండ్రులకు అర్ధమయ్యేలా అవగాహన చేయాలని అన్నారు. ఇంటి ప్రదేశాల్లో నీరు ఆగకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్నచో దోమలు వృద్ధి చెందుతాయని, దోమల నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. డ్రైడే ను చేపట్టి, ఇల్లు, ఆవరణలో కుండలు, కూలర్లు, పాతబకెట్లలో, ప్లాస్టిక్ డబ్బాల్లో, గుంటల్లో ఇంటి డాబా పైన నిల్వ నీటిని తొలగించుకొని పొడిగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. డెంగ్యూ దోమలు మంచినీటి లోనే వృద్ధి చెందుతాయని, వర్షాకాలంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అధికారులు డ్రై డే పై ప్రజలందరికీ అవగాహనకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. డ్రైడే కార్యక్రమం చేపట్టే మెప్మా సిబ్బంది, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ, ప్రతి వారం ఇంటింటికి వెళ్లి, ఇంటి యజమానులకు ఈ కార్యక్రమం పైన అవగాహన కల్పించి, వారితోనే వారి ఇంటి పరిసరాల్లో ఉన్నటువంటిని నీటి నిల్వలను తొలగించేలా, ఇంటి చుట్టూ ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను శుభ్రపర్చుకొనేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

తదనంతరం డంపింగ్ యార్డ్ ని, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో సందర్శించి, అక్కడ జరుగుతున్న బయో మైనింగ్ ని పరిశీలించారు. 264 వేల మెట్రిక్ టన్నుల లెగిసి వేస్ట్ ను ఇప్పటివరకు 85000 మైనింగ్ చేసి ఉన్నారని గమనించి, మిగిలిన మొత్తం త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. బయోమాని చేసిన తర్వాత వెలువడే ఆర్డిఎఫ్ ను పూర్తిగా డంపింగ్ యార్డ్ నుంచి తొలగించారని గమనించి, ఇదేవిధంగా బయో సాహిల్, ఇన్నత్ ను కూడా త్వరగా తొలగించాలన్నారు. డంపింగ్ యార్డ్ లోకి వస్తున్నటువంటి తడి చెత్త, పొడి చెత్త ఆటోలని తనిఖీ చేసి, నగరంలో చేపట్టే చెత్త సేకరణ ఆటోలన్నీ, తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, అలా సేకరించడం వల్ల ఉపయోగాలను ఆటో డ్రైవర్లకు, ట్రాక్టర్ డ్రైవర్లకు వివరించారు. అనంతరం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర రావునగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం - మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 08/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని నార్సింగి మున్సిపాలిటిలో విజయవంతం చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో డెంగ్యూ, మలేరియా గురించి అవగాహన కల్పించారు. బ్లూ క్రాస్ సొసైటీ వారు డాగ్ బైట్స్ ను ఎలా అరికట్టాలనే అం శంపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ విజయబాబు, మున్సిపల్ కమిషనర్ టి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మేనేజర్ యోగేష్, బ్లూ క్రాస్ సొసైటీ డైరెక్టర్ కుమారి, వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు

**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 08/ అక్షరం న్యూస్ : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ను గ్రేటర్‌లోనే ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, గ్రేటర్ కౌన్సిల్ విప్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆమ్రపాలిని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తో తోకల శ్రీనివాస్ రెడ్డి తోటి బీజేపీ కార్పొరేటర్లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. డివిజన్‌లోని సమస్యలపై, జిహెచ్‌ఎంసి కాంట్రాక్టర్ల చెల్లించాల్సిన బిల్లుల విషయమై కమిషనర్ కు వివరించామన్నారు. డివిజన్ పరిధిలోని పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని, అదేవిధంగా జలమండలి, నూతన భూగర్భ డ్రైనేజ్, స్ట్రీట్ లైట్స్ పనులు, మౌలిక సదుపాయాల కోసం కమిషనర్ కు తెలియజేశామన్నారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ లో అనేక సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి జిహెచ్‌ఎంసి కమిషనర్ తగిన చర్యలు చేపట్టాలని విన్నవించినట్లు వెల్లడించారు. ప్రతినెలా జోనల్ వైస్ గా ప్రజా సమస్యలపై పెండింగ్లో ఉన్న పనులపై సమావేశాన్ని నిర్వహించాలని కమిషనర్ ను కోరామన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గూడూర్ శ్రీకాంత్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 08/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంఛన లేకుండా కృషి చేయడం జరుగుతుందని శివరాంపల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గూడూర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నుండి గూడూరు శ్రీకాంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి సహకరిస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారని వివరించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి శ్రమించాలని కోరారు.

## బీజేఎంసీలో తలసేమియా బాధితుల కోసం రక్తదానం




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 08/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణ, సామాజిక వేత్త నరేందర్ బాబు పాల్గొని రక్తదానం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తాను 37 వ సారి రక్తదానం చేసినట్లు వివరించారు. ఆరోగ్య రీత్యా అర్హత ఉన్న వారు, క్రమం తప్పకుండా రక్తదానం చేయాలన్నారు. రక్తదానం అనేది ప్రాణాలను కాపాడటానికి ఒక సులభమైన ఇంకా శక్తివంతమైన మార్గం, మరింత మంది వ్యక్తులు ముందుకు వచ్చి దానం చేసేలా ప్రోత్సహించడం చాలా అవసరమని తెలిపారు. తలసేమియా అనేది జన్యుపరమైన రుగ్మత, ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుందని, సాధారణ రక్తమార్పిడులు పరిస్థితిని నిర్వహించడానికి చాలా ముఖ్యమైందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాగర్ గౌడ్, నదీమ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ లో ముమ్మరంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.08/ అక్షరం లీగల్ న్యూస్: 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం భార్ ఆధ్వర్యంలో ఘనంగా క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత కార్యదర్శి దూదిపాల రవికుమార్ తెలిపారు. అందులో భాగంగా నేడు న్యాయవాదులు కాన్ఫరెన్స్ హాల్లో పాటల పోటీలు నిర్వహించారు. చాలామంది న్యాయవాదులు న్యాయశాఖ సిబ్బంది పోటీలో పాల్గొని అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకత ఏమిటంటే, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వస%శీ%త్ తన మధుర స్వరంతో చక్కటి హిందీ గేయాన్ని ఆలపించి అందరిని ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి, మొదటి అదనపు జ్యుడిష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయిశ్రీ, మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ పాటల పోటీలలో న్యాయ నిర్ణేతలుగా జడ్జి భానుమతి న్యాయవాదులు గాజుల రామ్మూర్తి, సింగ్ ఉపేందర్ న్యాయశాఖ సిబ్బంది నుంచి మీనా కుమారిలు వ్యవహరించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి..



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 8 (అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, వైరా న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ వద్ద ముఖ్యమంత్రి సభకు చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సభ డయాస్, పార్కింగ్ పాయింట్స్, హెలీప్యాడ్, బ్యారీకెటింగ్ ల ఏర్పాట్లపై రూపొందించిన మ్యాప్ ను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పర్యటనలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన చేపట్టి, పర్యటన తేదీకి ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో గణేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, వైరా ఏసీపీ రహమాన్, అధికారులు తదితరులు ఉన్నారు.

## జిల్లా పూసల సంఘం సమావేశం



కోహెడ/సిద్దిపేట,ఆగస్టు 08(అక్షరం న్యూస్)సిద్దిపేట జిల్లా పూసల సంఘం కార్యవర్గ సమావేశం కోహెడ మండలం తంగాళ్లపల్లి వేణుగోపాలస్వామి దేవస్థాన ఆవరణలో జిల్లా అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం అధ్యక్షన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధికి కులవృత్తితో జీవించడం తప్ప మరే ఇతర మార్గాలు లేని సంచార జాతుల కులమైన పూసల కులాన్ని ప్రభుత్వం చేయూత అందించి ఆదుకోవాలని సిద్దిపేట జిల్లా పూసల సంఘం అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం కోరారు. రాష్ట్రంలో సంచార జాతుల కార్పొరేషన్ దేశంలో డిఎన్టీ జాబితాలోకి పూసల కులాన్ని చేర్చి కుల వృత్తినే నమ్ముకొని జీవించే కులాన్ని ప్రభుత్వాలు చేయూత అందించి ఆదుకోవాలని కోరారు చిరు వ్యాపారాలతో ఊరూరా వాడవాడలా వారసంతాలు జాతరలలో తిరుగుతూ జీవించే స్థితిగతులను గమనించి పూసల కులస్తులకు ప్రత్యేక ప్యాకేజీతో అభివృద్ధి చేయాలని కోరారు.అలాగే జిల్లా లో సంఘాల బలోపేతానికి చేసిన జిల్లా కమిటీ పనితీరును రాష్ట్రంలో జిల్లా కమిటి చేసే విన్నపాలపై చర్చించి కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానాలను ఆమోదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి తుపాకుల దుర్గేశం, జిల్లా కోశాధికారి గుంటిపల్లి నర్సింహులు, రాష్ట్ర కార్యదర్శి పులి రామకృష్ణ, రాష్ట్ర పదాదికారులు పన్నీరు నందం, గుంటిపల్లి సధాకర్,వివిధ బాధ్యతల్లో ఉన్న జిల్లాలోని వివిధ మండలాల సంఘం నాయకులు చెరుకూరి నర్సయ్య, చేను తిరుపతి, పొదిల కనకస్వామి, గుంటిపల్లి శ్రీనివాస్, పండారి,ఎల్లదాస్,ఎలక్షన్, మోహన్ ఈశ్వర్, మర్రి స్వామి,ముద్రకోల సతీష్,తుపాకుల రాజు, శ్రీనివాస్, పన్నీరు పెంటయ్య, ఖమ్మం సతీష్, శ్రీనివాస్, రమేష్, తిరుపతి, సత్యనారాయణ, ముద్రకోల లింగం, చేను సంపత్, దుర్గేశం, రమేష్, సుంకరి రవి, గుంటిపల్లి సుధాకర్, పొదిల ఆంజనేయులు,పొదిల రాజేశం, కోనేటి రమేష్, శ్రీనివాస్, సతీష్, తుపాకుల నర్సయ్య,రవీందర్, ఖమ్మం సాంబశివ, తదితరులున్నారు

## న్యాయవాదులపై పోలీసుల దాడి హేయమైన చర్య

### విధులను బహిష్కరించిన న్యాయవాదుల



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.08/ అక్షరం లీగల్ న్యూస్: జనగాం బార్ సోసియేషన్ లో న్యాయవాదుల దంపతులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ వారి పిలుపుమేరకు కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో నేడు, రేపు విధులు బహిష్కరిస్తూ జిల్లా కోర్టు భవనం ఎదుట నిరసన తెలియజేశారు. న్యాయవాదులపై పోలీసుల దాడి హేయమైన చర్యగా ఖండిస్తూ, భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతమైతే ఉద్యమం ఉధృతం చేస్తామని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, న్యాయవాదుల పైన ఎవరైనా దాడికి పాల్పడిన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు, ఎమ్మెస్సార్ రవిచంద్ర, దూదిపాల రవికుమార్, సాదిక్ పాషా, ప్రవీణ్ కుమార్ మరియు ఐలు రాష్ట్ర నాయకులు జలసూత్రం శివ ప్రసాద్, రమేష్ కుమార్ మక్కాడ్ ఐఏల్ జిల్లా కార్యదర్శి ఉప్పు శెట్టి సునీల్, ఎర్ర శ్రీను, స్.రామారావు, పౌర హక్కుల జిల్లా కార్యదర్శిసింగు ఉపేందర్, సీనియర్ న్యాయవాదులు జూనియర్ గాజుల రామ్మూర్తి, మెండు రాజమల్లు, బండ్ల రాజశేఖర్, నగేష్ కుమార్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడండి...



సీఎం సభకు ముస్తాబు చేయండి..

ఇందిరమ్మ ఇళ్లకు స్థలాలు చూడండి ..

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గం లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాకు వచ్చిన హౌసింగ్ కమిషనర్, స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమం జిల్లా ప్రత్యేక అధికారి విపి గౌతమ్, జిల్లా కలెక్టర్ ముజుమిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలు మర్యాపూర్వకంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను సంరక్షించడంతో పాటు ప్రభుత్వా ప్రజా అవసర కోసం వినియోగించాలని కోరినారు. ఈ క్రమంలో ఖమ్మం నగరంతో పాటు రఘునాధపాలెం మండలంలోని ప్రభుత్వ భూములను సైతం అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. వీటికి సంబంధించిన వాటికి ఫెన్సింగ్ వేసి బందోబస్తు చేయాలన్నారు. గోళ్లపాడు ఛానెల్ పెండింగ్ పనులు నాణ్యత ప్రకారం పూర్తి చేయాలన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కును ఏకో టూరిజియం పార్కుగా చేయాలన్నారు. అదేవిధంగా పార్క్ వెళ్లే రహదారి డబల్ రోడ్డు గా పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో ఖమ్మం నగరాన్ని సైతం సుందరంగా తీర్చిదిద్దాలన్నారు నగరంలోని

ప్రధాన ప్రాంతాలు డివైడర్ల లో మొక్కలు వేయడంతో పాటు అందంగా తీర్చిదిద్దాలన్నారు.ఖమ్మంలో మరో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సైతం చూడాలని ఆదేశించారు. స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటించి డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా చూసుకోవాలి: ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ బాలాజీ నగర్ లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటి అలాగే ప్రతి ఒక్కరూ తమ నివాసులలో విరివిగా చెట్లను నాటాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కార్ నాగరాజ్ తెలియజేశారు. అనంతరం అదే కాలనీలో వాటర్ ట్యాంక్ అధికారులతో కలిసి క్లీన్ చేయించారు. రెడ్డిపాలెం గ్రామ సమీపంలో ఉన్న చెరువును ఉన్న చెత్తను క్లీన్ చేయించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ నివాసం నందు పూల కుండీలో కానీ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీళ్లు ఉండకుండా చూసుకోవాలని దానివల్ల డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులకు గురికాకుండా చూసుకోవాలని మీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేసి ప్రజలందరు నిల్వ ఉండకుంట చూసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, వార్డ్ ఆఫీసర్ సంతోష్, మున్సిపల్ అధికారులు, కార్మికులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్)

వరంగల్ జిల్లానేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ తెలంగాణ భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మిక మండలి వారి సౌజన్యలతో గురువారం 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామంలోకుట్టు మిషన్ లో శిక్షణ పూర్తి చేస్తున్న వారికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ధ్రువీకరణ పత్రాలు అందజేసి కుట్టుమిషన్స్ పంపిణీ చేశారు. హైదరాబాద్,ఆగస్ట్8(మెట్రో ఉదయం)

అనంతరం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డివిజన్ ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా ఎలా జాగ్రత్తగా ఉండాలో తెలియజేస్తూ ర్యాలీగా ఊరికి కుంటల దగ్గరికి వెళ్లి ఆయిల్ బాల్స్ వేసి ప్రజలందరు తమ నివాసాల దగ్గర నీరు నిలువ లేకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానిక డివిజన్ కార్పొరేటర్ జన్ను శిభారాణి - అనిల్ కుమార్, ఏడి గారు, శిక్షణ ట్రైనర్, పొందినవారు స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గురువును కలిసిన పూర్వ విద్యార్థులు



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్)

- విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య విడదీయరాని అనుబంధం ఉంటుంది. విద్యార్థులను సన్మార్గంలో నడిపే మార్గదర్శి గురువు. తల్లిదండ్రుల తర్వాత టీచర్లే పిల్లలను శ్రద్ధగా చూసుకుంటారు. ఇక ప్రభుత్వ బడుల్లో అయితే విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య బంధం మరింతగా ఉంటుంది. తన విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు ఎంతో శ్రమిస్తారు. విద్యాబుద్ధులు నేర్పి సన్మార్గంలో నడిపించేది గురువులే. తెలంగాణలో ఉపాధ్యాయుల బదిలీలు జరిగాయి. అయితే కొత్తగూడ మండలంలోని ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాలకు పదోన్నతితో వచ్చిన కె.రవీందర్ రెడ్డి వచ్చిన విషయం తెలుసుకున్న2000-2001 సంవత్సరానికి చెందిన విద్యార్థులు తమకు భోధించిన గురువును కలుసుకొని సంతోషించారు. ఈ కార్యక్రమంలో తాటి సుదర్శన్, గోగు విజయ్ కుమార్,ప్రవీణ్ కుమార్, సరిత,సుధాకర్,రమేష్ లు పాల్గొన్నారు.

## సియం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్) మండలం పుట్టపాక గ్రామ పంచాయతీలో ప్రియతమ నేత మునుగోడు శాసనసభ్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో సి యం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి చెక్కులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. లబ్దిదారులు గజం జయమ్మ -60,000/-సుక్క కవిత -20, 000/- గట్టు యాదిరెడ్డి-15,000/-మంటిపల్లి కవిత-14,000/-

బాతరాజుసునిత-13,500/-దొంతగొని యాదయ్య-7,500/-రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజం సత్యనారాయణ,గంజి కృష్ణయ్య, గజం సత్యనారాయణ, కానుగుల యాదయ్య, సామల రాములు, జెల్ల మార్కండేయ పెంబల్ల కృష్ణ, దేప ప్రవీణ్ రెడ్డి, గంజి వెంకటేశం, కొత్త విజయ్, రావిరాల సత్యనారాయణ, డా. గంజి వెంకటేశ్వర్లు, పిట్ట క్రిష్ణ, సుక్క నర్సింహ్మా,ఆందోజు కరుణాకర్, గజం మదుసూదన్ మొదలగు వారు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్)

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు టిఎస్ నిరంతరం కృషి చేస్తోందని సంఘ జిల్లా అధ్యక్షులు యాల్ల అమర్నాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనందరావు అన్నారు.రాయికల్, అల్లీపూర్, ఇటిక్యాల, భూపతిపూర్, కొత్తపేట్, మైతాపూర్ కిష్టంపేట్ లతో పాటు పలు గ్రామాల్లో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్య పరిష్కారంకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారన్నారు.ప్రాథమిక ప్రధానోపాధ్యాయ పోస్టుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. కస్తూరిభా గాంధీ, మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలకు కృషి చేస్తామన్నారు.సిపిఎస్ రద్దు కు కృషి చేయాలని తాట్లావాయి కాంప్లెక్స్ ఉపాధ్యాయులు జిల్లా అధ్యక్షులకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్, బొమ్మకంటి రవికుమార్, జిల్లా నాయకులు కన్నవేణి మల్లారెడ్డి, అంతడుపుల గంగారాజం, గుర్రం శ్రీనివాస్, మండల అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, గాజంగి రాజేశం,దొంతి సతీష్,ఉషాకోల రాము,అక్కనపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సన్మానం



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్)

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని ఆయుర్వేద దావఖానాలో ఫార్మసిస్ట్ గా చేసిపని బదిలీపై వెళుతున్న ఫార్మసిస్ట్ జలంధర్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లైసెట్టి శేఖర్, పల్లె డాక్టర్ మౌనిక ,కరోబార్ రాజేందర్, ఆశా వర్కర్ సుజాత తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల సందర్శన



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్)

విద్యాప్రవేశ్ గ్రేడ్ 1 సర్వే లో భాగంగా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేష్ ఎఫ్ ఐ ఎస్ (ఫీల్డ్ ఇన్విస్టిగేటర్స్ )జి సత్యనారాయణ ,చిలుక హేమలత ,వినోద్ కుమార్ సర్వే లో భాగంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారుప్రధానోపాధ్యాయులకు ఒకటో తరగతి భోదిస్తున్న ఉపాధ్యాయులతో పలు అంశాలు చర్చించారు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం విధ్యాప్రవేశ్ ప్రోగ్రామ్ అమలు స్థితి అంచనా

వేయడమని ఎఫ్ ఐ ఎస్ బృందం తెలిపారు ఒకటవ తరగతి విద్యార్థులకు తెలుగు,గణితం,ఆంగ్లం విషయాలకు సంబంధించి మోడల్స్ ద్వారా అస్సేస్మెంట్ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి వేణు గోపాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం




హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్)

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛధనం-పచ్చధనం 5రోజుల కార్యక్రమంలో భాగంగా సీజనల్ వ్యాధులు-వాటి వల్ల కలిగే నష్టాలు-వాటి నివారణ-ఆరోగ్యం అంశాలపై డా.కే దీపక్ రెడ్డి,పిల్లల వైద్య నిపుణులు మరియు కే అనూష రెడ్డి, స్త్రీల వైద్య నిపుణులు విద్యార్థి విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు%ఉ%ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్య ఏదైనా పరిష్కరిస్తాం

**కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ**



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్)

సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో నెలకొన్న ఏ సమస్యనైనా పరిష్కరిస్తామని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జన్యావుల రామకృష్ణ అన్నారు.

గురువారం వార్డ్ 7 లోని చిన్నకమేల, టీచర్స్ కాలనీల్లో పర్యటించిన రామకృష్ణ స్థానికులతో మాట్లాడారు. స్థానికులను అక్కడి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ లో నెలకొన్న సమస్యలను పరిష్కారం కోసం పని చేస్తున్నామని, అభివృద్ధి నిధులకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇప్పటికే విన్నవించామని పేర్కొన్నారు. కేంద్రం ఇస్తున్న నిధులతో పాటు ఇంకా అధికంగా నిధులు కేటాయించాలని అధికారులను, సంబంధిత మంత్రులను కలిసి విన్నవించానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధుల విషయంలో అన్ని నియోజక వర్గాల మాదిరిగానే న్యాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రశాంత్, శ్రీధర్ రెడ్డి లతో పాటుగా స్థానికులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగుల కు 50 ఫీట్మెంట్ ప్రకటించాలి

**మెదక్ జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి**



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్)

తెలంగాణ పిఆర్టియు 2024 సభ్యత్వ నమోదు పక్షోత్సవాల్లో భాగంగా గురువారం రోజు మెదక్ మండల శాఖ ఆధ్వర్యంలో మాచవరం, మక్తా భూపతిపూర్ , కొంటూర్, రాచుపల్లి, కాజీపల్లి. పాఠశాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ జిల్లా. పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ మాట్లాడారు. గత పిఆర్సి లో రెగ్యులర్ ఉద్యోగుల తో పాటుగా, కాంట్రాక్ట్ ఉద్యోగులకూ ఫిట్మెంట్ వర్తించే విధంగా చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో కే.జీ.బీ.వీ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తించే విధంగా, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు-నోషనల్ సర్వీసు సాధిస్తామని రాష్ట్ర పిఆర్టియు హామీ ఇచ్చారు పని ప్ర.కార్యదర్శి గుర్తు చేశారు. ఉద్యోగ-ఉపాధ్యాయులకు వెంటనే 50 శాతం తో లిపిఆర్సి ని ప్రకటించాలని, మిగిలి 5 డి.ఏ.లు కూడా ప్రభుత్వం జీ.ఓ.లను విడుదల చేయాలని, ఆయన కోరారు. పి ఆర్ టి యు సంఘం పటిష్ఠంగా ఉన్నప్పుడే ప్రభుత్వాన్ని కదిలించి ఏ సమస్యనైనా సాధించగలుగతారు అని తెలిపారు. అందుకే పి ఆర్ టి యు సంఘంలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని వారు కోరారు.

జీ.ఓ .నెంబర్ 11, 12 సవరించి బిఈడి అర్హత కలిగిన ఉపాధ్యాయుల కు పి ఎస్ హెచ్ ఎం పోస్ట్ లు కల్పించాలని, మరియు 10,000 పి.ఎస్. హెచ్.ఎం. పోస్టులు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి ప్ర కార్యదర్శి తెలిపారు.ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ వెంటనే క్లియర్ చేయాలని,విద్యార్థులకు పాఠశాలలో 40 నిమిషాలు బోధన సమయం ఎక్కువగా కావడంతో, విద్యార్థులు స్ట్రెస్ కు గురి అయ్యి ఫీలవుతున్నారు అని మెదక్ జిల్లా ప్ర. కార్యదర్శి తెలిపారు. గత సం.రం ఉదయము 9:00 నుండి సాయంత్రం 3.35 గం.ల వరకు పాఠశాల సమయపాలన ఉండేది అనియు, కానీ ఇప్పుడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.15 నిమిషాల వరకు నడుపుతున్నారు అని ఆయన తెలిపారు.విద్యార్థులు సాయంత్రం సమయంలో బాగా మానసికంగా శారీరకంగా స్ట్రెస్ కు గురై, విద్యార్థులు నీరసపడు తున్నారు అని తెలిపారు. ఇట్టి విషయాన్ని ప్రభుత్వం గ్రహించి, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రభావం పడకుండా, ప్రాథమిక పాఠశాలల సమయాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని, ప్రభుత్వాన్ని కోరినారు.ఈ కార్యక్రమంలో శిరిగే చంద్రశేఖర్ , ఇమ్మడి సంతోష్ కుమార్, వేముల శ్రీనివాస్ , సాయిలు,శంకర్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# రైతు సేవ కేంద్రాన్ని గోదాం నీ ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యనారాయణ టేస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్ :

ఉమ్మడి వరంగల్ జిల్లాభూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ఆధ్వర్యంలో 31 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, ఇస్సిపేట గ్రామంలో 27 లక్షల రూపాయలతో నిర్మించిన గోదాం నీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తెలంగాణా రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరక్టర్ సంపెల్లి నర్సింగ రావు,ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, డిసివో శైలజ,డిసిసిబి సీఈఓ వజీర్ సుల్తాన్,డైరెక్టర్లు,అధికారులు రైతులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్ నిర్వహించాలి: వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు రవికుమార్



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్ :

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జె.పి నడ్డా ఆదేశాల మేరకు , కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సూచన మేరకు వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం ధర్మారంలో హర్ ఘర్ తిరంగా పై బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ నాయకులతో కలిసి జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూఆగస్టు10-11, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాలచుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలి అన్నారు. (మండల స్థాయిలో కనీసం ఒక విగ్రహం, వీలైనన్ని విగ్రహాలు) అమరవీరుల స్మారక చిహ్నాలు, విగ్రహాల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి పుష్పాంజలి ఘటించాలి.ఆగస్టు11-13,ప్రతి మండలం, మున్సిపాలిటీలలో అసెంబ్లీ స్థాయిలో యువమోర్చా ఆధ్వర్యంలో 'తిరంగ యాత్ర' నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మోర్చా వివిధ స్థాయి నాయకులు తప్పక పాల్గొనాలి అన్నారు.ఆగస్టు 12, జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీ నిర్వహించా లన్నారు.ఆగస్టు 13 నుండి 15 వరకు కోట్లాది దేశ ప్రజలతో పాటు ప్రతి కార్యకర్త ప్రతి ఇల్లు, భవనాన్ని సందర్శించి, వారు హర్ ఘర్ తిరంగలో భాగస్వాములయ్యేలా చూడాలని,ఈ కార్యక్రమాల్లో పిల్లలు పాల్గొనేలా చూడా ల న్నారు. తద్వారా వారిలో జాతీయ సమైక్య భావన పెంపొందుతుందన్నారు.

ఆగస్టు 13 తిరంగా ఉత్సవం రాష్ట్ర జిల్లా కేంద్రంలో ప్రముఖ ప్రదేశంలో ప్రముఖ్ లను ఒకచోట చేర్చి సామూహికంగా జాతీయ గీతం ఆలపించా లన్నారు.

ఆగస్టు 14న 'విభజన గాయాల స్మారక దినం'. భారతదేశ విభజన ఘోరమైన ఊచకోతలతో కూడిన, ప్రజలు ప్రాణాలరచేత పెట్టుకొని ఇల్లు, వాకిలి వదిలిన విషాద గాథ. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సమ్మేళనాలు, సదస్సులు నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యాయాన్ని స్మరించుకోవాలి. నాడు అసువులు బాసిన లక్షలాది మందికి నివాళులు అర్పించాలని అన్నారు. జిల్లా కేంద్రంలో ఒక హాల్ మీటింగ్ ఏర్పాటు చేయాలి. రాష్ట్ర పార్టీ నుండి ముఖ్య అతిథిని పంపడం జరుగుతుందన్నారు.

ఆగస్టు 15 ప్రతి మండలంలో, బూత్ స్థాయిలో జరిగే జెండా వందన కార్యక్రమంలో ప్రతి బిజెపి కార్యకర్త తప్పక పాల్గొనాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, పరకాల అసెంబ్లీ కంటెస్టెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిలు బాకం హరీ శంకర్, రేసు శ్రీనివాస్, జిల్లా నాయకులు రాణా ప్రతాపరెడ్డి, కంభంపాటి పుల్లారావు, మరియు జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా అధ్యక్షులు, నాయకులు మరియు మండలడివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జులు పాల్గొన్నారు.

# పాఠశాల మరమ్మతులకు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే



హైదరాబాద్, ఆగస్ట్8(( అక్షరం న్యూస్ :

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మూడో డివిజన్ పరిధి లోని అరెపల్లె గ్రామ ప్రభుత్వ పాఠశాలలు శిథిలా వస్థకు ఉందని స్థానిక నాయకుల సమా చారం మేరకు పాఠశాలను వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ సందర్శించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడి పాఠశాల నా యొక్క నిధుల నుంచి తక్షణమే మరమ్మతులు చేయిస్తానని తెలియజేశారు. అరేపల్లె గ్రామ రైతులు పొలాలకు వెళ్లడానికి కెనాల్ కాల్వ పై బ్రిడ్జి ఏర్పాటు కోసం స్థానిక నాయకులతో కలిసి సందర్శించి అధికారులతో మాట్లాడి త్వరలోనే బ్రిడ్జి నిర్మించే విధంగా కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జన్ను శీభరాణి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్దె పెద్దన్న, గాదె రాము, సంపత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఐసిఎంలో పదాతిదళాల సైనిక అధికారులకి శిక్షణ

- మూడు నెలపాటు శిక్షణ ఉంటుంది
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ యస్ఎల్ఎన్ టి శ్రీనివాస్..
- ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోండి





హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్

హుస్నాబాద్ నియోజకవర్గం లోని చిగురు మామిడి మండలంలో చిగురుమామిడి:సహకార నిర్వహణ సంస్థ,కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం,రాజేంద్రనగర్ ఆవరణలో గురువారం భారత వాయు, నౌక, పదాతి దళాల సైనిక అధికారులకి,కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 4మాసాల శిక్షణ కార్యక్రమం ప్రారంభం కార్యక్రమానికి పి ఉదయ్ కుమార్,ఐ.ఏ.యస్ తెలంగాణ రాష్ట్ర రిజిస్టార్ అఫ్ కోఆపరేటివ్స్ జాయింట్ సెక్రటరీ, తెలంగాణ ప్రభుత్వం ముఖ్య అతిథి గా హాజరు అయినారు.ఈశిక్షణ కార్యక్రమంలో దేశం లోని 10రాష్ట్రాలలో విధులు నిర్వహిస్తున్న మూడు దళాల సైనిక అధికారులు పాల్గొంటున్నారని,వీరి ఉద్యోగ విరమణ అనంతరం పునరావాస కార్యక్రమంలో భాగముగా ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నదని డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు.ముఖ్య అతిథి మాట్లాడుతూ వ్యాపార నిర్వహణ లో కృషి,వ్యాపార దక్షత తో కూడిన ఆర్థిక క్రమశిక్షణ వలన మేలు జరుగుతుందని రిజిస్టార్ అఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ అభి ప్రాయపడినారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అకౌంటింగ్, కాస్టింగ్, మార్కెటింగ్,బిజినెస్ మోడల్స్ వంటి అంశాల పై అవగాహన కల్పిస్తామని శ్రీ సురేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరములో అయిదు కార్యక్రమాలు కేంద్ర రక్షణ శాఖ కేటాయించినట్లు డాక్టర్ ఆర్. గణేశన్, డైరెక్టర్ అన్నారు.జాతీయ గీత ఆలాపనతో కార్యక్రమం ముగిసిందని తెలిపారు.

# సర్వేల్ గ్రామ పంచాయతీలో రైతు ఉత్పత్తి దారుల సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ





హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో రైతుల కోసం ఉత్పత్తి దారుల సమైక్య భవనానికి నారాయణపురం మండల పరిషత్ అధికారి శ్రీ జనార్దన్ రెడ్డి,మదర్ థెరిస్సా రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు శ్రీ జులియన్ పోలిశెట్టి ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది.2019 సంవత్సరంలో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సహకారంతో నారాయణపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ధన్ ఫౌండేషన్ ప్రోత్సహించింది. రిజిస్ట్రేషన్ జరిగిన నాటి నుంచి ఈ ఫెడరేషన్ రైతాంగం ఎదుగుదలకు కృషి చేస్తోంది అని అన్నారు. ఈఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా రైతులకు నాణ్యమైన పంట ఇన్ పుట్స్, క్రాప్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, వాల్యూ అడిక్షన్ అండ్ మార్కెటింగ్, ఆగ్రో అడ్వైజరీ సేవలు అందుతాయి అని చెప్పారు.ఇప్పుడు ఫార్మర్స్ ఫెడరేషన్ సుస్థిరతను పెంపొందించడానికి మదర్ థెరిస్సా రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఈ సంస్థకు మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చింది. సుమారు రూ.26,00000/- వ్యయంతో ఫెడరేషన్ భవనాన్ని మంజూరు చేస్తున్నారు. ఈ సహకారం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ చైర్మన్ పల్లె పుష్పారెడ్డి, సెక్రెటరీ జక్కిడి మెగా రెడ్డి, బోర్డు సభ్యులు, సీఈవో దేవరకొండ బాబు, దన్ ఫౌండేషన్ రీజినల్ కోఆర్డినేటర్ మల్లికార్జున్, సర్వేల్ శ్రీ రామలింగేశ్వర దేవస్థానం చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ వెల్లంకి చెందిన గౌడ్, మాజీ తాజా సర్పంచ్ కట్టెల బిక్షపతి, మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలపరాజు స్వామి, వెనుముల జగన్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గాదరి శంకరయ్య, బొల్లమల్ల సత్యనారాయణ, చెరుకు నరేష్, కట్టెల బాలకృష్ణ, వర్ధన్ నాగార్జున, వెల్లంకి నరేష్, భాస్కర్ ఈశ్వర్, గ్రామ రైతు నాయకులు, అధ్యక్షులు, ధన్ ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులు అవగాహన పెంచుకోవాలి

- అదనపు ఆదాయం
- రైతులకు అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్..
- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్





హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్

హుస్నాబాద్ నియోజకవర్గంఎల్కతుర్తి, మండలంలోని రైతు వేదికలో రైతులు వ్యవసాయం తో పాటు అనుబంధ రంగాలపై దృష్టి పెట్టి అదనపు ఆదాయం పొందాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి, జీల్గుల గ్రామాలలోని రైతు వేదికలలో గురువారం 'వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అవగాహన సదస్సు' ను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కీములపై ఎక్కడా లేని విధంగా హుస్నాబాద్ నియోజకవర్గం లో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎల్కతుర్తి ప్రాంతం ఒకప్పుడు మల్బరీ రైతులతో కళకళలాడిందని గుర్తు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు కొత్త పంటలు ఆయిల్ ఫామ్ వేయాలని కోరారు పని చేయాలని, వరి, పత్తి, మిర్చి పంటలే కాకుండా అదనపు ఆదాయం పొందేందుకు టెక్నాలజీ ని ఉపయోగించి పంటలు వేయాలని కోరారు. కోతుల బెడద కు ఆయిలఫాం ఎంతో బాగుంటుందని అన్నారు పొలాల్లో బాటలు పోసుకోవాలంటే ఉపాధి హామీ అధికారులను సంప్రదించాలని సూచించారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచన మేరకు పంటలను సాగు చేయాలని కోరారు రైతుకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు హుస్నాబాద్ లోని తన కార్యాలయం లో డిప్యుటేషన్ మీద డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని ప్రత్యేక అధికారిగా నియమించామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేవాదుల ఈఎన్సీ తో మాట్లాడి, ఈ నెల 15వ తేదీ నుండి ధర్మసాగర్ ఉత్తర కాల్వ ద్వారా దేవాదుల ఆయకట్టు 11 వేల ఎకరాల కు నీటి విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఆర్డీవో వెంకటేష్, ఏడీఏ దామోదర్ రెడ్డి, తహసీల్దార్ జగత్ సింగ్, ఏవో రాజ్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ సుస్మిత, ఉపాధి హామీ ఏపీఓ అనిత, వెటర్నరీ అధికారి దీపిక, సెరీకల్చర్ ఆఫీసర్ సారంగపాణి, సొసైటీ చైర్మన్ రవీందర్ గౌడ్, ఏపీఎం రవీందర్, వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల్లో పథకాలు, రాయితీలు, ఆదాయ మార్గాలపై వివరించారు. సదస్సులో రైతులతో పాటు టీపీసీసీ మెంబర్ బీ అశోక్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సుకినె సంతాజీ, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, విలేజ్ ప్రెసిడెంట్ శీలం అనిల్ కుమార్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్ మాజీ యూత్ అధ్యక్షులు అంబాల స్వామి గొర్రె మహేందర్ శనిగరపు వెంకటేష్ స్వరూప డాక్టర్ రమేష్ బాబు రత్నాకర్ బత్తిని రవీందర్ గౌడ్ గొడిశాల అర్జున్ గౌడ్ నరేష్ గౌడ్ ప్రదీప్ గౌడ్ అంబాల శ్రీకాంత్, హింగె శ్రీకాంత్, గొడిశాల రాజన్న, వెంకటరమణ రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను గుర్తించి పూర్తి చేయాలి: ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్8((అక్షరంన్యూస్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనిపరకాల నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులను గుర్తించి,వెంటనే పూర్తి చేయాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు.పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అబివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూగ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు తన దృష్టికి తీసుకురావాలని, గ్రామాలలోనీ సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయిస్తానని అన్నారు.పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.నూతనంగా మంజూరైన పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పనుల ప్రగతిని వేగవంతం చేసి రోడ్లు భవనాలను నాణ్యతగా నిర్మించాలన్నారు.

నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న రహదారులు, మంచినీటి, పైపులైన్ల పనుల పురోగతిని ఎంఎల్ఏ అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసికొని నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామాలలో కొత్తగా ప్రతిపాదించిన పనుల నిర్మాణాలకు అంచనా వ్యయాన్ని సిద్ధం చేయాలన్నారు.అంతే కాకుండా పనుల చేపడుతున్న సమయంలో ప్రజలకు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# నాగచైతన్య , నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం

**వివరాలు వెల్లడించిన తండ్రి నాగార్జున**



టాలీవుడ్ హీరో నాగచైతన్య , నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం జరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలను నటుడు నాగార్జున సోషల్‌మీడియాలో పంచుకున్నారు. నా తనయుడు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం ఈరోజు ఉదయం 9.42 గంటలకు జరిగింది. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకోవడం సంతోషంగా ఉంది. మా కుటుంబంలోకి ఆమెను సంతోషంగా ఆహ్వానిస్తున్నాం. నూతన జంటకు నా అభినందనలు. వీరి జీవితం సంతోషం, ప్రేమతో నిండాలని కోరుకుంటున్నా 8.8.8 అనంతమైన ప్రేమకు నాంది అని నాగార్జున పేర్కొన్నారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందించారు. కొత్త జంటకు శుభాకాంక్షలు తెలిపారు. నాగచైతన్యకు గతంలో నటి సమంతతో పెళ్లయ్యాక కొంతకాలానికి వ్యక్తిగత కారణాల వల్ల వారిద్దరూ విడిపోయారు. చై-శోభిత ఎంతోకాలం నుంచి స్నేహితులుగా ఉన్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. శోభిత ధూళిపాళ్ల 2013లో ఫెమినా మిస్ ఇండియా టైటిల్ విన్నర్‌గా నిలిచారు. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నారు. నాగచైతన్య 'తండేల్'తో బిజీగా ఉన్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో ఇది రూపొందుతోంది.

# ఆ కథ నాకోసమే రాసినట్లుగా ఉంది: తాప్సీ



హసీన్ దిల్‌రుబా'తో 2021లో విజయాన్ని అందుకున్నారు నటి తాప్సీ ఇప్పుడు దీనికి కొనసాగింపుగా తెరకెక్కిన 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' విడుదలకు సిద్ధంగా ఉంది. ఈనేపథ్యంలోనే తాప్సీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 'హసీన్ దిల్‌రుబా'లో హీరోయిన్ పాత్ర కోసం మొదట వేరే నటిని అనుకున్నారని చెప్పారు. అనుకోని కారణాల వల్ల ఆమె సినిమాలో నటించకపోవడంతో.. తాను ఆ ప్రాజెక్ట్‌లో భాగమయ్యానని చెప్పారు. తానొక విభిన్నమైన కథతో సినిమా చేయాలనుకుంటున్నానని దర్శకురాలు కనికా ధిల్లాన్ ఓసారి నాకు చెప్పారు. ఆ కథ వినేందుకు నేనెంతో ఆసక్తిగా ఉన్నానని ఆమెకు తెలియజేశా. అదే సమయంలో నేను వేరే సినిమా షూటింగ్‌లో బిజీ అయ్యా. ఆ షూట్ పూర్తయ్యేసరికి.. కనికా వేరే నటిని సంప్రదించినట్లు తెలిసింది. వారిద్దరి మధ్య ఒప్పందం కుదిరిందని త్వరలో ఆ సినిమా పట్టాలెక్కనున్నట్లు వార్తలు వచ్చాయి. కొన్ని నెలల తర్వాత కనికా ఫోన్ చేసి.. ఎందుకు? ఏమిటి? అని ప్రశ్నించకుండా స్క్రిప్ట్ నరేషన్ కోసం ఆఫీస్‌కు రమ్మని పిలిచింది. స్క్రిప్ట్ విన్న వెంటనే ఈ కథ నాకోసమే రాసినట్లు అనిపించింది. వెంటనే ఆ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పా' అని తాప్సీ చెప్పారు. ఇందులో తాప్సీ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో యాక్ట్ చేశారు. 2021లో నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడీ చిత్రానికి కొనసాగింపుగా సిద్ధమైన 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' ఆగస్టు 9న విడుదలకు సిద్ధంగా ఉంది. విక్రాంత్ మస్సే, సన్నీ కౌశల్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు.

## చిత్రోదయం

# పవన్ అద్భుతాలు సృష్టిస్తారు





### నటి శ్రియ ఆసక్తికర కామెంట్స్

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ను ఉద్దేశించి నటి శ్రియ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాదులోని ఓ షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆమె.. రానున్న రోజుల్లో పవన్‌కల్యాణ్ అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పవన్‌కల్యాణ్ అద్భుతమైన విజయం అందుకున్నారు. ఆయన విషయంలో నేనెంతో గర్వంగా ఉన్నా. మేమిద్దరం గతంలో 'బాలు' కోసం కలిసి వర్క్ చేశాం. ఆయన చాలా సైలెంట్‌గా ఉంటారు. శ్రమపడే మనస్తత్వం కలిగిన వ్యక్తి. ఆ సినిమాలోని ఓ పాట చిత్రీకరణ సమయంలో ఆయన కాలికి గాయమైంది. పాట షూట్ పూర్తయ్యేవరకూ ఆ విషయాన్ని ఎవరితోనూ చెప్పలేదు. ప్రజలకు మంచి చేయాలని ఎప్పుడూ తాపత్రయపడేవారు. ప్రజలు ఆయన్ని ఎన్నుకోవడం సంతోషంగా ఉంది. ఆయన అద్భుతాలు సృష్టిస్తారని నేను నమ్ముతున్నా అని శ్రియ తెలిపారు. చిరంజీవితో మరోసారి కలిసి వర్క్ చేయాలనుకుంటున్నానని చెప్పారు. ప్రస్తుతం తాను 'షో టైమ్' అనే కార్యక్రమం కోసం వర్క్ చేస్తున్నానని చెప్పారు. బాలీవుడ్‌లోనూ అవకాశాలు వస్తున్నాయన్నారు. తెలుగులో తేజ సజ్జా మూవీ కోసం యాక్ట్ చేస్తున్నానన్నారు. సినిమాకు ఇప్పుడు భాషతో సంబంధం లేదని.. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు వీక్షిస్తున్నారని తెలిపారు. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లో ఏ చిత్ర పరిశ్రమ అంటే ఇష్టమని విలేకరి ప్రశ్నించగా.. ఇండియన్ సినిమా అని చెప్పడం తనకు ఇష్టమన్నారు.

# హరిహరవీరమల్లులో అనుపమ్ ఖేర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మరో అదనపు ఆకర్షణ తోడైంది. లెజెండరీ నటులలో ఒకరైన అనుపమ్ ఖేర్ హరి హర వీరమల్లు'లో భాగమయ్యారు. ఈ చిత్రంలో ఆయన అత్యంత విలువైన పాత్ర పోషిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారిగా లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్ తో తెరను పంచుకోబోతున్నారు. ఈ ఇద్దరు అగ్ర నటుల కలయికలో వచ్చే సన్నివేశాలు సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అభిమానులను ఎంతగానో అలరిస్తాయని నిర్మాతలు చెబుతున్నారు. 'హరి హర వీరమల్లు' చిత్రం జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతిని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జ్యోతి కృష్ణ 'హరి హర వీరమల్లు' చిత్ర దర్శకత్వ బాధ్యతలను తీసుకొని, సినిమాపై అంచనాలను పెంచే ప్రత్యేక టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న పవన్ కళ్యాణ్ అభిమానులు, ప్రత్యేక టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో, రెట్టింపు ఉత్సాహంతో మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస ఈ చిత్రం యొక్క మిగిలిన భాగం చిత్రీకరణ పూర్తి చేయడం కోసం సాంకేతికత బృందంలో చేరారు. లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి మరియు వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్, బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ వంటి దిగ్గజాలు ఈ అద్భుత చిత్రం కోసం పని చేస్తున్నారు. ఏ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే మిగిలిన భాగం చిత్రీకరణను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం చిత్రబృందం లొకేషన్ల వేటలో ఉంది. మరోవైపు నిర్మాణానంతర పనులు ప్రారంభించారు. వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. 'హరి హర వీరమల్లు పార్ట్-1: స్వోర్డ్ లబ స్పిరిట్' త్వరలో విడుదల కానుంది. మరిన్ని వివరాలను నిర్మాతలు త్వరలో వెల్లడించనున్నారు.

# ఎన్నో సినిమా షూటింగ్‌లకు సజీవ సాక్ష్యం

### గోదావరి ఒడ్డున నేలగొరిగిన 150 ఏళ్ల నాటి చెట్టు



గోదావరి నది వరద ఉధృతికి సినిమా చెట్టు (కుమారదేవం చెట్టు) ఇటీవల నేలకొరిగిన విషయం తెలిసిందే. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామంలో గోదావరి నది తీరాన ఉన్న 150 సంవత్సరాల చరిత్ర కలిగిన గన్నేరు చెట్టు ఇది. టాలీవుడ్‌లో దాదాపు 300కి పైగా సినిమాలు ఈ చెట్టు కింద షూటింగ్ జరుపుకున్నాయని.. దిగ్గజ దర్శకులు వంశీ, కె విశ్వనాథ్, జంధ్యాల, బాపు, రాఘవేంద్ర రావు తమ సినిమాల్లో ఈ చెట్టుని వాడినట్లు స్థానికులు చెబుతుంటారు. చివరిగా ఇక్కడ రామ్ చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్ షూటింగ్ ఇక్కడ జరుపుకున్నట్లు సమాచారం. చాలా సినిమాలను ఈ చెట్టు కింద తీయడం వలన దీనిని సినిమా చెట్టు అంటారని.. నిర్మాతలకు, దర్శకులకు వారి సినిమాలో ఈ చెట్టును చూపించి నట్లయితే ఆ సినిమా విజయం సాధిస్తుందని అప్పట్లో నమ్మకం ఉండేదని సమాచారం. అయితే ఈ చెట్టు కూలిపోవడంతో కుమారదేవం ప్రజలతో పాటు సినీ ప్రియులు ఆవేదన చెందుతున్నారు. ఆధునిక పద్ధతులను ఉపయోగించి చెట్టుని ఎలాగైనా బ్రతికించండి అంటూ ఏపీ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఇక దర్శకుడు వంశీకి అయితే ఈ చెట్టుతో ప్రత్యేక అనుబంధం ఉంది. చిన్నప్పుడు ఇక్కడే వంశీ అడుకునేవాడని గ్రామస్థులు చెబుతున్నారు. అయితే తాజాగా ఈ చెట్టు కూలిన విషయాన్ని తెలుసుకున్న దర్శకుడు వంశీ చెట్టుని సందర్శించాడు. గోదావరి వరద ఉధృతికి చెట్టు కూలిపోవడంతో వంశీ బోరుమని ఏడ్చినట్లు సమాచారం. అయితే తాను చెట్టు చివరచూపు కోసం ఇక్కడికి వచ్చానని చెట్టు కూలిపోవడం చాలా బాధగా ఉందని వంశీ తెలిపాడు.

# ఆరోగ్యం, వీది కుక్కల బేడదపై దృష్టి పెట్టండి





**-స్వచ్ఛదానం -పచ్చదనం కార్యక్రమం లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం**

**చొప్పదండి /కరీంనగర్, ఆగస్టు 08 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మున్సిపాలిటీలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం లో భాగంగా ఆరోగ్యం/ వీది కుక్కల బేడద పై దృష్టి పెట్టండి కార్యక్రమం ను మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా నివారణ పై పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల లలో సమావేశం నిర్వహించి ఇన్ఫర్మేషన్, ఏడ్యూకేషన్, కమ్యూనికేషన్ ( ఐఈసీ ) క్యాంపెయిన్ నిర్వహించారు. మహిళా సంఘాలు, ఆశా కార్యకర్తల సమన్వయముతో సీజనల్ వ్యాదుల నివారణకు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై వార్డుల వారిగా పట్టణ ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు.అన్ని వార్డులలో ఇంటెన్సివ్ క్లినింగ్, యాంటీ లార్వా రసాయనాలు, ప్రతి రోజూ ఫాగింగ్ ( మతిలియాన్ )చేయబడుతున్నాయని మున్సిపల్ అధికారులు తెలిపారు. నీటి టాంకులు, కొలనులు, నీరు నిల్వ గల ప్రాంతాలలో దోమల వృద్దిని నివారించాటానికి చేయటమైనదని మున్సిపల్ అధికారులు తెలిపారు.

మానవులపై దాడి చేసే అవకాశం వున్న క్రూరమైన కుక్కలను గుర్తించి సర్వే చేయుటకు, జిల్లా పశు వైద్య శాల ( జంతు జన నియంత్రణ కేంద్రం )లో యానిమల్ జనన కట్టడి చేయుటకు పశు సంవర్ధక శాఖ అధికారులు ఈ వీది కుక్కలను క్రియా రహితం చేయుటకు తగు చర్యలు తీసుకొంటామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ కమీషనర్ కే. నాగరాజు, మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్ లు,వైద్యాధికారులు, వెటర్నరీ డాక్టర్,ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మెప్మా ఆర్పీ లు, అంగన్వాడీ టీచర్ లు, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత





**- స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు**

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 08(అక్షరం న్యూస్):** ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని కళాశాల ఆవరణంలో మొక్కలు నా అనంతరం పాఠశాలలో నే వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం పొందడం తేజస్వి ని కి బహుమతి అందించారు సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరు చెట్టు నాటి పర్యావరణాన్ని కాపాడాలని చెట్లు నాటడం కాదు నాటిన చెట్టు బతికించడం కూడా అవసరమని అన్నారు పర్యావరణా న్ని కాపాడాలంటే ప్లాస్టిక్ను వాడకూడదు అని ప్లాస్టిక్ రహిత గ్రామాల కోసం ప్రతి ఒక్క రు ప్రయత్నం చేయాలని కృషి ఉంటే మనుషులు ఒకరు అవుతారు అని పదానికి న్యాయం చేయాలని అన్నారు ప్లాస్టిక్ వల్ల ఎంత అని అర్థం జరుగుతుందో మనందరికీ తెలుసు అని దాన్ని నివారించడం కోసం ప్రతి ఒక్కరు ఒక మంచి చెట్టు నాటి ప్లాస్టిక్ వాడకండి నిషేధించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ బి యాకన్న డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ రమేష్ ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీ ఓ ఎం పి ఓ రాజయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ తో పాటు ఉపాధ్యాయులు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండ కాంగ్రెస్ ప్రభుత్వం

**- సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయరమణారావు**



**ఓదెల /పెద్దపల్లి ఆగస్టు 08(అక్షరం న్యూస్):** ఓదెల మండల కేంద్రంలో 147 లబ్ధి దారుల లకు సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా ఎలాంటి ఇబ్బందులు ఉండవని. అన్న ఈ నేపథ అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక సహాయం కింద సి.ఏం సహాయక నిధి చెక్కులను గురువారం రోజున ఓదెల మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో ఓదెల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 147 మంది లబ్ధిదారులకు రూ.36,79,500 /- (ముప్పై ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల రూపాయల) విలువ గల సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందాఅని పేద ప్రజలకు ఎల్లప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందా అని అన్నారు.

ఓదెల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందగా వారికి అయినటువంటి ఖర్చులను సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి రూ. 36,79,500 /- (ముప్పై ఆరు లక్షల డేబ్బై తొమ్మిది వేల ఐదు వందల రూపాయల ) విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అని అలాగే గత బి.అర్.ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫి పెద్ద బోగస్ అని విమర్శించారు..పేదల పక్షాన కొట్లాడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా 1,50,000 వరకు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగిందని మిగిలిన రైతులకు కూడా ఆగస్టు 15 తారీకు లోపు, రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను మొత్తం మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. 2014 సంవత్సరంలో ఏర్పాటైన బీఆర్ఎస్ గవర్నమెంట్ రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసిందని,టిఆర్ఎస్ గవర్నమెంట్ హయాంలో,రైతులు పండించిన వడ్లను రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్ల రూపంలో రైతుల రక్తాన్ని తాగారని అన్నారు.

దేశంలో ఉన్న బిజెపి పార్టీ కూడా ఏ రాష్ట్రంలో ఏకకాలంలో రుణమాఫీ చేయలేదని, అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందని అన్నారు. దాదాపు 31 వేల కోట్ల రూపాయలను రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు.

త్వరలోనే నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలుచేయాలి

**- రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేపట్టాలి..**
**- సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు అభినందనీయం...**
**- రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలి..**
**- విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ జేపిసి వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి**



**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 8 (అక్షరంన్యూస్):** రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించి, అమలు చేయాలని తెలంగాణ మాదిగ జేపీసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పు వెల్లడించి దేశంలోని అన్ని రాష్ట్రాలు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జనాభా దామాషా ప్రకారం అమలు చేయాలని, ఆ అధికారం రాష్ట్రాలకే ఉందని ఇచ్చిన తీర్పు అభినందనీయమన్నారు. ఎమ్మార్పీఎస్ 7 శాతం రిజర్వేషన్ల కోసమేనా... 30 ఏళ్ల ఉద్యమం చేసింది.? దీని ప్రకారం కేవలం మాదిగలకు 6, 7 శాతం కోసమే ఉద్యమం చేస్తే దానికి అర్థంలేదని, తెలంగాణ మాదిగల చిరకాల డిమాండ్ 12 శాతాన్ని అమలు చేయాలన్నారు.

అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరగా ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగలకు విద్య, ఉద్యోగ, ఉపాధిలలో 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. పంజాబ్ రాష్ట్రం వేసిన పిటీషన్ కు అనుకూలంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అన్న మాన్యవార్ కాన్సిరాం ప్రకారం మాదిగలకు సరైన కోట దక్కేందుకు చేసే పోరాటానికి సిద్ధం అవుతున్నామని అందుకు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఈ నెల 11న హైదరాబాదులో జగజ్జీవన్ రామ్ భవనంలో జరిగే "మాదిగ సంఘాల సదస్సును" జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగల రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి వినాయకరావు(ధీరన్), మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మట్టె గురుమూర్తి, సీనియర్ నాయకులు చారీ శ్రీరామ్, మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు నెమలి కిషోర్, సీనియర్ నాయకులు సిద్దార్థ పూలే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్, సీనియర్ నాయకులు వేల్పుల మురళి, మహిళా నాయకురాలు మందా ఉషా, మట్టె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి హత్నూర మండల ఉపాధ్యక్షులుగా జక్కుల పాండు



**మెదక్, బ్యూరో, హత్నూర, ఆగస్టు, 08( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నవాబ్ పేట్ గ్రామానికి చెందిన జక్కుల పాండు హత్నూర మండల ఉపాధ్యక్షుడిగా నియామక పత్రం అందజేసిన బీజేపీ హత్నూర మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి జె వై యం నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీకాంత్ యువమోర్చా మండల అధ్యక్షులు గణేష్ బీజేపీ మండల నాయకులు తోట రాజు మల్లేష్ యాదవ్ శ్రీశైలం రామచందర్ యాదగిరి రామ్ చందర్ శ్రీశైలం మల్లేశం నరేష్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పనితి సైదులు జన్మదిన వేడుకలు..



**ఖమ్మం/వైరా ఆగస్టు 8 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ పనితి సైదులు జన్మదిన వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. అర్ధ రాత్రి నుంచే బారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఏడో వార్డులో ప్రజలు కేక్ కట్ చేసి కౌన్సిలర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ సైదులు ఇటువంటి ఎన్నో జన్మదినాలను జరుపుకొని రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు ముఖ్య కార్యకర్తలు కౌన్సిలర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## డెంగ్యూ మలేరియా నివారణకు పరిసరాలలో నీరునిల్వ లేకుండా చూసుకోవాలి





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 8/అక్ష రంన్యూస్:** వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యా ధులైన డెంగ్యూ మలేరియా బారిన పడ కుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై గురువారం 6వ వార్డ్ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరా లలో నీరు నిలువ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు దీనివల్ల దోమ లు వ్యాప్తి చెంది ప్రజలు డెంగ్యూ మలేరి యా బారిన పడతారని సూచించారు ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ సంఘాని బాలమణిపోచయ్య వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ ఏఎన్ఎం ఇందిరా ఆర్ పి కిరణ్ ఠాకూర్ వి జయ్ రావు తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ):** , ఆగస్టు 8: ప్రతీ ఉద్యోగికి బదిలీ సహజమని, విధి నిర్వహణలో అందించిన సేవలు అందరి హృదయాలలో నిలిచిపోతాయని తాజా మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మినరేందర్ అన్నారు. మండలంలోని కోమల్ల ప్రాథమిక పాఠశాలలో ఉ పాధ్యాయుడిగా 13 సంవత్సరాల పాటు సేవలందించిన టీ.సారయ్య బదిలీపై వెళ్తున్న సందర్భంగా పాఠశాల ఆవరణలో గ రువారం ఏర్పాటు చేసిన అభినందన సన్మాన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. అంతకు ముందు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు సారయ్యను సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారిరఘునందన్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులుజాన్ సుందర్రావు, ఉపాధ్యాయులుఅన్నపూర్ణ,పుష్ప, మాధవి,సంతోష్ రెడ్డి,కమలాకర్, సురేష్ గ్రామస్తులు రమ, రేణుక, స్వప్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఆగస్టు 8:** పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ముందు గురువారం ఒక రోజు సమ్మె చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు జివో నె,60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన మె మోరాండంను సూపరింటెండెంట్ రమేష్ కు అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేష్, కొయ్యడ బిక్షపతి, యూసుఫ్ మియా, కర్రె రవి, బిర్రు యాదలక్ష్మి, కడారి సుజాత, బానోతు లాల్సింగ్, జరుపలలింగం, తోకల కొంరయ్య, భూక్య నర్సింహా, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తప్పించుకు తిరుగుతున్న నిందితుడి అరెస్టు

**- జైలుకు తరలింపు**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 8/అక్ష రం న్యూస్:** బెయిల్ పై వచ్చి కోర్టుకు హాజ రు కాకుండాతప్పించుకు తిరుగుతున్న నిందితుడిని పోలీసులు తిరిగి అరెస్టు చేసి జైలుకు పంపిన సంఘటన ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో చోట చేసుకుంది పోలీసులు తె లిపిన వివరాల ప్రకారంఎల్లారెడ్డిపట్టణ కేంద్రానికి చెందిన కళ్యాణి ఇందిరమ్మ ఇంట్లోకి 2018వ సంవత్సరంలో గుంజి వెంకటేష్ భార్య గుంజి దివ్య దంపతులిద్దరూ అద్దెకు దిగారు కొన్ని రోజుల అనంతరం భార్య భర్తలిద్దరు కలిసి అదును చూసిఇంటి యజమాని అయిన ఇందిరమ్మకు ఆమె భర్తకు కల్లులో మత్తు మందు ఇవ్వగా వారు నిద్ర మత్తులోకి జారిన వెంటనే వెంకటేష్ దివ్య ఇద్దరు కలిసివారిపై ఉన్న బంగారు నగల ను కాజేశారు మత్తు మందు ప్రభావం వల్ల ఇందిరమ్మ భర్త అయిన శంకరయ్య మరణించగా ఇట్టి ఘటనకు సంబంధించి పోలీసులువెంకటేష్ దివ్యలను అరెస్ట్ చేసి రి మాండ్ కు తరలించారుఅనంతరం నింది తులిద్దరూ బెయిల్ పై బయటకువచ్చి కో ర్టుకు హాజరుకాకుండా తప్పించుకు తిరు గుతున్నందున కామారెడ్డి కోర్టు నిందితు డిపైతిరిగిఅరెస్ట్ వారెంట్ జారీచెయ్యగా ఎ ల్లారెడ్డి పోలీసులు వెంకటేష్ ను పట్టుకొని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి అ తడికి జైలు శిక్ష విధించగా పోలీసులు తిరి గినిందితుడైన వెంకటేష్ ను కామారెడ్డి జి ల్లా జైలుకు తరలించారు.

## రైతుల రిలే నిరాహార దీక్ష విరింపజేపించిన ఆవుల రాజిరెడ్డి



**మెదక్,బ్యూరో, నర్సాపూర్, ఆగస్టు,08( అక్షరం న్యూస్ ):** మెదక్ జిల్లా నర్సాపూర్ చౌరస్తాలో కొండపోచమ్మ కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు 28 వ రోజులు రిలే నిరాహార దీక్ష చేస్తున్న రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను వీరింప జెపించిన పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ అవుల రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మైనారిటీ జిల్లా నాయకులు హబీబ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్ అశోక్ అంజి గౌడ్ కార్యకర్తలు రిలే దీక్షలో పాల్గొన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టలను మాయం చేస్తున్న రియల్టర్లపై చర్యలు తీసుకోవాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 8:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లారీలలో ఎర్రమట్టి తరలిస్తు గుట్టలను మాయం చేస్తున్న రియల్టర్లపై రెవెన్యూ, మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు డిమాండ్ చేశారు. మండలంలోని ఆశ్వరావుపల్లి గ్రామ శివారులో ఉన్న గుట్టల నుండి లారీలలో ఆక్రమంగా మట్టి తరలిస్తున్న లారీని సీపీఎం నాయకులు గురువారం నిలిపివేశారు. ఈ సందర్భంగా పొదల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తు%శీ% దొంగలో తొక్కి కొందరు రియల్టర్లు హిటాచీ మిషన్లతో గుట్టలను తవ్వుతూ మట్టిని లారీలలో వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసు న్న వెంచర్లకు తరలిస్తున్నారని అన్నారు. మట్టి లోడుతో వెళ్తున్న లారీల వల్ల గ్రామంలోని రోడ్లు గుంతలమయంగా మారాయ ని, దీంతో ప్రజలు రోడ్లపై నుండి నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సం బంధిత అధికారులు స్పందించి ఆక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## గుండెపోటుతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

**- పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**



**జ్యోతి నగర్ ఆగస్టు 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ పి. ప్రవీణ్ పీసీ .3386 గుండెపోటుతో మరణించగా ఆయన భార్య అనూషకి భద్రత ఎక్స్గ్రేషియా 5,49,000 (ఐదు లక్షల నలభై తొమ్మిది వేల రూపాయల ) చెక్ ను ఈ రోజు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) తన కార్యాలయం లో వారికి అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ అశోక్ కుమార్, సూపరిండెంట్ సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# వైరాలో రూ.72.42 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..

**- వైరాలో 100 పడకల ఆసుపత్రి, మంచినీటి పథకానికి శంకుస్థాపన..**
**- ఉప ముఖ్యమంత్రి భట్టి పర్యటనకు ఏర్పాట్లు చేస్తున్న వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అధికారులు..**



**ఖమ్మం/ వైరా ఆగస్టు 8 (అక్షరంన్యూస్):** అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన నిమిత్తం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా వైరా లో శుక్రవారం పర్యటిస్తారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వైరా లో పర్యటించిన భట్టి విక్రమార్క నియోజకవర్గం అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ కోరిన విధంగా అధికారులతో ప్రణాళికలను తయారు చేయించారు. వైరా నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల నే ప్రభుత్వ ఎజెండాగా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. వైరా నియోజకవర్గ రైతుల సమస్య పరిష్కారానికి సాగునీరు అందించి బీడు భూములను సస్యశ్యామలం చేయడానికి సీతారామ ప్రాజెక్టు నుంచి రాజీవ్ సాగర్ లింకు కెనాల్ ద్వారా వైరా కు నీళ్లు తీసుకువచ్చే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఆగస్టు 15 న రాజీవ్ సాగర్ కెనాల్ ను ప్రారంభించే లక్ష్యంగా యుద్ధ ప్రాతిపదికన కెనాల్ తవ్వకాల పనులు సాగుతున్నాయి. వైరా నియోజకవర్గ ప్రజల రైతుల తాగు, సాగు నీటి అవసరాలు రాజీవ్ కెనాల్ ద్వారా తీర్చు తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నియోజకవర్గ ప్రజల వైద్యంపై దృష్టి సారించారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలు గా మార్చడానికి నిర్ణయం తీసుకొని ఈ బడ్జెట్ లో నిధులను సైతం కేటాయించారు. అలాగే వైరా మున్సిపాలిటీలో ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించడానికి అమృత్ 2.0 పథకం తీసుకొచ్చారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఎంతో ప్రాశస్త్యం, చరిత్ర కలిగిన శివాలయం అభివృద్ధి, గ్రామంలో భూగర్భ జలాలు పెరగడానికి చెక్ డ్యామ్ నిర్మాణం, వైరా రివర్ ఆధునీకరణ లో భాగంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేయనున్నారు.

**వైరాలో డిప్యూటీ సీఎం పర్యటన ఇలా**

వైరా లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఉదయం 7:30 గంటలకు హైదరాబాద్ ప్రజాభవన్ నుంచి రోడ్డు మార్గం గుండా బయలుదేరుతారు. ఉదయం 11 గంటలకు వైరా నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మరియు అధికారులు ఘనంగా స్వాగతం పలుకుతారు. ఉదయం 11 10 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు వైరా మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకంలో భాగంగా 26.87 కోట్ల రూపాయలతో మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేస్తారు అదేవిధంగా వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం కు చేరుకుంటారు. గ్రామంలోని శివాలయానికి సంబంధించి 65 లక్షల రూపాయలతో స్నానాల ఘాట్, 4 కోట్ల 20 లక్షల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మాణం, 7 కోట్ల 70 లక్షల రూపాయలతో రిటైనింగ్ వాల్, వైరా రివర్ ఆధునికంలో భాగంగా 33 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయనున్న రిటైనింగ్ వాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేడు వైరా లో చేపట్టే పర్యటనకు స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# పెద్దపల్లి ఎంసిహెచ్ ఆసుపత్రిలో టిఫ్ఫా స్కానింగ్ సేవలు ప్రారంభం



**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- టిఫ్ఫా స్కానింగ్ సేవలను గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలి**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -08 అక్షరం న్యూస్:** పెద్దపెల్లి జిల్లాలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో గర్భిణీ స్త్రీల కొరకు టిఫ్ఫా స్కానింగ్ సేవలు ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో టిఫ్ఫా స్కానింగ్ కేంద్రాన్ని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ గురువారం ప్రారంభించారు. అనంతరం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి మెడికల్ సూపరింటెండెంట్ గా నూతనంగా నియమితులైన డాక్టర్ రాజశేఖర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి గర్భిణీ స్త్రీలకు అవసరమైన స్కానింగ్ నిర్వ హించేందుకు టిఫ్ఫా స్కానింగ్ యంత్రాలు ఉపయోగ పడతాయని, పెద్దపల్లి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన టిఫ్ఫా స్కానింగ్ యంత్రాన్ని అవసరమైన గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలని,ఎంసిహెచ్ ఆసుపత్రిలో ఉచితంగా టిఫ్ఫా స్కానింగ్ చేయడం జరుగుతుందని, బయట స్కానింగ్ చేయించుకొని అనవసరపు డబ్బులు ఖర్చు చేసుకోవద్దని, కలెక్టర్ పిలుపునిచ్చారు. టిఫ్ఫా స్కానింగ్ యంత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సీనియర్ వైద్యులు డాక్టర్ వాసు దేవ రెడ్డి,ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, రేడియాలజీ వైద్యులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ సంధ్యారాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -08 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చీకురాయి రోడ్డు వద్ద ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏ.ఎన్ .సీ రిజిస్ట్రేషన్, ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలు, వైద్య పరీక్షల నిర్వహణ, రిఫరల్ కెసులు, అవుట్ పేషంట్ వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రిఫర్ చేసిన కేసులను ఫాలో అప్ చేయాలని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద వచ్చే మహిళలకు అవసరమైన అన్ని పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ మహిళల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ఔట్ పేషంట్ రోగులకు అవసరమైన వైద్య పరీక్షలను తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్య అధికారి డాక్టర్ స్వప్న, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు

**- ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయిన మావోయిస్టులు జిల్లా ఎస్పీ :రోహిత్ రాజు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.08/ అక్షరం న్యూస్:** నిషేధిత మావోయిస్ట్ పార్టీ ఆధివాసి ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. సుక్మాజిల్లా, ఛత్తీస్గఢ్ రాష్ట్రం కు చెందిన ఇద్దరు మావోయిస్టులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 141%డ%88బిఎన్ సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర మావోయిస్ట్ పార్టీ శబరి ఏరియా సభ్యుడైన వెట్టీ లక్ష్మయ్య, ఛత్తీస్గఢ్ రాష్ట మావోయిస్ట్ పార్టీ గొల్లపల్లి సభ్యుడైన మల్లం దేవ స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయారని. మావోయిస్ట్ పార్టీ నాయకుల వేదింపులు భరించలేక చాలామంది సభ్యులు లొంగిపోవడానికి సిద్ధంగా వున్నారని, .జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా కౌన్సిలింగ్ నకు హాజరయిన కుటుంబసభ్యులు మావోయిస్ట్ పార్టీలో పనిచేస్తున్న వారిని బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని, ఇందులో భాగంగానే ఈ రోజు వీరిద్దరు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని తెలిపారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం బలవంతపు వసుల్లే లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండ దని అమాయకపు అదివాసిలను బయబ్రాంతులకు గురిచేస్తున్నారని, లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని, సయంగా గాని తమ దగ్గరలో గల పోలీసు స్టేషన్లో లేదా జల్లా ఉన్నతాధికారులను గానీ సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్నిరకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని పిలుపునిచ్చారు.

# యువతకు విద్యా ఉపాధి అవకాశాల కోసం కృషి చేస్తా..

**- బయ్యు వినయ్ కుమార్**
**- కూసుమంచి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న బయ్యు వినయ్ కుమార్ని గెలిపించండి..**



**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 8 ( అక్షరంన్యూస్):** భారత జాతీయ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రాహుల్ గాంధీ స్ఫూర్తితో నేటి యువత పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తూ కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న పాలేరు నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు పర్యాయాలు కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అనుక్షణం పార్టీ సంస్థ గత నిర్మాణం కొరకు పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ యువతలో ఎప్పటి కప్పుడు చైతన్యాన్ని కలిగించి యువ నాయకుడిగా ఎదుగుతున్న బయ్యు వినయ్ కుమారుని గెలిపిద్దాం. పార్టీ పట్ల యువత పట్ల సామాగ్ర బాధ్యత సామాగ్ర విశ్లేషణ కలిగిన వ్యక్తికి అండగా ఉందాం. యూత్ కాంగ్రెస్ కూసుమంచి మండలం అధ్యక్షుడిగా గెలిపించు కుందాం. బీసీ కుటుంబంలో పుట్టి కూసుమంచి మండలంలో అందరికీ నోటిలో నాలుకల మెదులుతూ అందరి కష్టాలు తన కష్టాలుగా భావించి అందరికీ తెలిసిన వాడు నాయకత్వ లక్షణాలు కలిగిన వాడు ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం శ్రమించేవాడు పార్టీలో కార్యకర్తలను ప్రేరేపిస్తూ వారికి వారి లక్షణాలను గుర్తు చేస్తూ అందరికీ ఆదర్శంగా సమాజం పట్ల బాధ్యత కలిగిన బయ్యు వినోద్ కుమార్ కు అండగా నిలుద్దాం. కూసుమంచి మండలం యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన బయ్యు వినయ్ కుమార్ కూసుమంచి మండలం యూత్ కాంగ్రెస్ మండల అధ్య క్షునిగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలైన యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ఆన్లైన్ సభ్యత్వ ప్రక్రియ ఆగష్టు 10 నుండి నెల రోజుల పాటు జరుగ నుంది. కావున మండల స్థాయి అధ్యక్ష బరిలో కూసుమంచి మం డలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు కిర్తి శేషుడు బయ్యు లింగయ్య కుమారుడు వినయ్ కుమార్ సభ్యత్వ నమోదులో పాల్గొన దంతో పాటు అత్యదిక సభ్యులు తనకు మద్దత్తు తెలిపి తనను ముందంజ లో ఉంచి గెలిపిం చాలని కోరుతున్నాడు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు యువత భవిష్యత్తు కోసం నిరంతర కృషి చేస్తూ వారిని కాపాడుకునే ప్రయత్నం చేసే మంచి వాక్చాతుర్యం ఉన్న వ్యక్తి స్నేహశాలి జిల్లా స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో సంబంధాలు ఉన్న వ్యక్తి బయ్యు వినయ్ కుమార్ నీ కూసుమంచి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకోవాలని యువకులు బలంగా కోరుకుం టున్నారు. కూసుమంచి మండలంలో యూత్ కాంగ్రెస్ లో కార్యకర్తల కష్టసుఖాలలో పాలుపంచుకునే వ్యక్తి యువత ఉపాధి ఉద్యోగాల విషయంలో చేదోడు వాదోడుగా ఉంటూ మండల యూత్ కాంగ్రెస్ పార్టీకి పనిచేసే దమ్మున్న వ్యక్తి బయ్యు వినయ్ కుమార్ నే కూసుమంచి మండల యూత్ అధ్యక్షులుగా ఎన్నుకుందాం . తాను ఈ పదవికి బరిలో నిలిచేందుకు గాను తను పార్టీ కోసం నిత్యం శ్రమిం చానని పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం తో పాటు పార్టీ పిలుపు మేరకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద ఆందోళన కార్యక్రమాలు పార్టీ శ్రేణులతో కలిసి ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నాని తెలిపారు. కావున తనను యూత్ కాంగ్రెస్ సభ్యత్వం పొందిన అభ్యర్థులందరు ప్రథమంగా తనకు మద్దత్తు తెలిపి యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని అభ్యర్థించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609